19వ వసంతంలోకి..

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

ప్రకాశం
బాపట్ల

శుక్రవారం 24 అక్టోబరు 2025

పేజీలు 8




- గ్రానైట్ సీనరేజ్ ఏఎంఆర్ సంస్థకు అప్పగింత
- నేటి నుంచి వసూళ్లు ప్రారంభం
- దిక్కుతోచనిస్థితిలో గ్రానైట్ యాజమాన్యం

# చర్చలు విఫలమైనట్టే..!!

చీమకుర్తి, మేజర్‌న్యూస్: జిల్లా వ్యాప్తంగా వివిధ ఖనిజ సంపదలపై సీనరేజ్ వసూళ్లకు ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం చీమకుర్తి గ్రానైట్ పరిశ్రమలపై తీవ్ర ప్రభావం పడనుంది. చీమకుర్తి పరిసర ప్రాంతాలలో వివిధ గ్రానైట్ పరిశ్రమలు వాటికి అనుబంధంగా ఉన్న కంకర మిల్లులు, గ్రానైట్ ఫ్యాక్టరీల వ్యాపారాలు విస్తారంగా ఉండటంతో వీటిపై ఏఎంఆర్ సంస్థ సీనరేజీ వసూళ్ల ప్రభావం అధిక నష్టానికి గురి చేస్తుందని యజమానులు వాపోతున్నారు. అనేక దఫాలుగా ఏఎంఆర్ సంస్థలతో జరిగిన చర్చలు విఫలం కావడంతో స్థానిక ప్రజాప్రతినిధులు వద్ద మంత్రుల వద్ద తమ గోడును వెళ్ళబోసుకున్న సంగతి తెలిసిందే. ప్రధానంగా గ్రానైట్ పాలిషింగ్ యూనిట్‌ల యాజమాన్యం తీవ్రంగా నష్టపోతామని సంబంధించిన యాజమాన్య అసోసియేషన్ అనేక దఫాలుగా వారికి ఉన్న సమస్యలు ప్రస్తావిస్తూ మినహాయింపులు కోరుతున్నారు. కానీ ఏఎంఆర్ సంస్థలు వారికి ఉన్న పరిస్థితులు అన్నింటినీ కలిపి ప్రభుత్వం ద్వారా చర్చలకు సానుకూల మార్గాలను కల్పిస్తూనే గ్రానైట్ సీనరేజ్ వసూళ్లకు వేగవంతం చేశారు. శుక్రవారం నుంచి సీనరేజ్ వసూళ్లను కొనసాగించనున్నట్లు విశ్వసనియ సమాచారం. గ్రానైట్ పోలిషింగ్ యూనిట్లు యాజమాన్యాలు ముందు నుయ్యి వెనుక గొయ్యి'లా వారి సమస్యలను ఎక్కడ ఎలా పరిష్కరించుకోవాలో అర్థం కాని సంకట పరిస్థితిలో ఉన్నారు.

# జగన్ పచ్చి అబద్ధాల కోరు



- నకిలీ మద్యంతో పేదల ప్రాణాలు తీసిన జగన్ కాదా..
- విశాఖకు గూగూల్ డేటా సెంటర్ తెచ్చిందెవరో గూగుల్‌ని అడిగితే చంద్రబాబు, లోకేశ్ పేర్లు చెబుతుంది
- గూగుల్ డేటా సెంటర్‌కు జగన్‌కేంటి సంబంధం?
- వినేవాళ్లుంటే విశాఖకు సముద్రం కూడా తెచ్చానంటాడు!
- భోగాపురం ఎయిర్‌పోర్ట్ జగన్ తెచ్చానడం సిగ్గుచేటు
- మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ధ్వజం

సూర్యప్రతినిధి, ఒంగోలు

జగన్‌ను మించిన అబద్దాల కోరు ఈ దేశంలో లేరని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ధ్వజమెత్తారు. ఈ మేరకు గురువారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ముఖ్యమంత్రిగా పని చేసిన వ్యక్తి ఇంతలా దిగజారి అబద్దాలు మాట్లాడుతారా అని దుయ్యబట్టారు. నకిలీ మద్యం కుంభకోణంలో వేళ్లన్నీ వైసీపీ వైపే చూపిస్తున్నాయని పేర్కొన్నారు. నకిలీ మద్యం కేసులో నిందితుడు జనార్ధనరావు జోగి రమేష్ సన్నిహితుడు కాదా అని ప్రశ్నించారు. అయిదేళ్ల పాలనలో నకిలీ మద్యంతో పేదల ప్రాణాలు తీసింది జగన్ కాదా అని దుయ్యబట్టారు. విశాఖకు గూగూల్ డేటా సెంటర్

మిగతా 8లో



# ఆక్వా ఎగుమతులకు కొత్త అవకాశాలు

- ఆస్ట్రేలియా పర్యటనతో ఆక్వా రైతులకు ఊరట
- ఆక్వా రంగ అభివృద్ధికి మంత్రి లోకేశ్ కృషి అభినందనీయం
- ఏపి సీ ఫుడ్ బ్రాండ్‌కు అంతర్జాతీయ గుర్తింపునకు లోకేశ్ కృషి: ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

సూర్యప్రతినిధి, ఒంగోలు

రాష్ట్రంలో ఆక్వా రంగం అభివృద్ధికి మంత్రి నారా లోకేశ్ తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయమని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. ఆస్ట్రేలియా పర్యటనలో లోకేశ్ చేపట్టిన చర్చలు, ఒప్పందాలు ఆక్వా రైతులకు కొత్త ఊపిరి నింపాయని ఆయన పేర్కొన్నారు.ఆక్వా ఎగుమతులకు అడ్డంకులు తొలగించడంతో పాటు, ప్రపంచ మార్కెట్లో ఆంధ్రప్రదేశ్ సీ ఫుడ్ బ్రాండ్‌కు గుర్తింపు తీసుకురావడంలో లోకేశ్ కీలకపాత్ర పోషిస్తున్నారని ఏలూరి అన్నారు.

**ఆక్వా ఎగుమతులకు ప్రోత్సాహం**

మంత్రి లోకేశ్ ఆస్ట్రేలియా పర్యటనలో సీ ఫుడ్ ప్రాసెసింగ్, ఎగుమతి సంస్థల ప్రతినిధులతో విస్తృత చర్చలు జరిపినట్లు ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. దీంతో ఏపి ఆక్వా ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్లలో కొత్త అవకాశాలు సృష్టించబడ్డాయని అన్నారు. రాష్ట్ర ఆక్వా రైతులు ఎదుర్కొంటున్న ఎగుమతి సమస్యలు, సర్టిఫికేషన్ సమస్యలు పరిష్కరించేందుకు లోకేశ్ చూపిన చొరవ మార్పు తీసుకువస్తుందని ప్రశంసించారు.

**ఆక్వా బంధం - కొత్త అవకాశాలకు నాంది**

ఆస్ట్రేలియా ఆక్వా పరిశ్రమలతో ఏపి ప్రభుత్వ సహకారం కొత్త అవకాశాలకు మార్గం సుగమం చేస్తుందని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. 'ఇరుదేశాల మధ్య సాంకేతిక మార్పిడి, పరిశోధన సహకారం,

మిగతా 8లో

# వర్షాలతో అన్నదాతలు నష్టపోకూడదు

ఎరువులు అందుబాటులో ఉంచాలి - రైతులకు ఎటువంటి ఇబ్బందులు రానివ్వొద్దు
వ్యవసాయ అధికారుల సమీక్షలో మంత్రి గొట్టిపాటి రవికుమార్



అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి నియోజకవర్గ పరిధిలోని రైతులకు ఎరువులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ వ్యవసాయ శాఖ అధికారులకు స్పష్టం చేశారు. తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో గురువారం వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ రైతులకు

మిగతా 8లో

# ముందస్తు చర్యలు చేపట్టాలి

- తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలి
- గ్రామాల్లోని వర్షపు నీటిని చెరువులకు మళ్లించాలి
- పంట నష్ట నివేదికలను ఎప్పటికప్పుడు తెలియజేయాలి
- వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి డాక్టర్ స్వామి అధికారులకు ఆదేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్: భారీ వర్షాల వలన జిల్లాలో ఎలాంటి ప్రాణ, పశు, ఆస్తి నష్టం జరగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటూ పరిస్థితిని నిరంతరం గమనిస్తూ ఉండాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి చెప్పారు. గురువారం కలెక్టర్ కార్యాలయానికి వచ్చిన ఆయన జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణలతో కలిసి

మిగతా 8లో





## వర్షపు నీరు బయటకు పంపే ఏర్పాటు చేయాలి

నిజాంపట్నం, మేయర్‌న్యూస్: గత మూడు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాల వల్ల మండలంలోని ప్రధాన రహదారులు, లోతట్టు ప్రాంతాలన్నీ నీట మునిగాయి. నిన్నటి వరకు ప్రజలు అనేక రకాలైన జ్వరాలతో ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఈ వర్షం ప్రభావంతో దోమలు అభివృద్ధి చెంది అవి మనుషులపై మరింత ప్రభావం చూపిస్తాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. నిజాంపట్నం రజక పేట లోని వర్షపు నీటితో రహదారులు నీట మునిగాయి. పంచాయతీ అధికారులు గ్రామాలలో నిలిచిన వర్షపు నీటిని ఎప్పటికప్పుడు బయటకు పంపే ఏర్పాటు చేస్తే దోమలు అభివృద్ధి చెందకుండా ఉంటాయి. మరో ప్రక్క గ్రామ ప్రజలు రాకపోకలకు ఇబ్బందా లేకుండా ఉంటారని ప్రజలు కోరుతున్నారు.



## స్వాములకు సేవ చేయడంలో సంతోషం



రేపల్లె, మేజర్‌న్యూస్: అయ్యప్ప స్వామి మాల ధరించిన స్వాములకు సేవ చేయడం చాలా సంతోషంగా ఉందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ వ్యక్తిగత సహాయకులు ప్రముఖ న్యాయవాది యరగళ్ల ధర్మతేజ అన్నారు. గురువారం నియోజకవర్గంలోని చెరుకుపల్లి మండలం గుళ్ళపల్లి అయ్యప్ప స్వామి వారి పీఠం వద్ద మాల ధరించిన 250 మంది స్వాములకు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అనంతరం ధర్మతేజ మాట్లాడుతూ ఎంతో నిష్ఠ నియమాలతో మాల ధరించి స్వామివారికి విశిష్ట పూజలు అందిస్తున్న స్వాములకు అన్నదానం చేస్తున్న ప్రతి ఒక్కరికి స్వామివారి ఆశీస్సులు మెండుగా ఉంటాయని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మాల ధరించిన స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## మండల టిడిపి పార్టీ కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవం





బల్లికురవ, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికలలో భాగంగా గురువారం బల్లికురవ లోని మండల పార్టీ కార్యాలయంలో జరిగిన తెదేపా నేతల సమావేశంలో మండల కార్యవర్గాన్ని పార్టీ శ్రేణులు ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. మండల పార్టీ అధ్యక్షుడిగా నక్కబొక్కలపాడు గ్రామానికి చెందిన ధూళిపాళ్ల హనుమంతరావు, మండల కార్యదర్శిగా కత్తి అశోక్, మండల ఉపాధ్యక్షులుగా నూనె యెహోను, కోశాధికారిగా సంపతి సొరియస్, కార్యనిర్వాహక కార్యదర్శులుగా గంప చిన్న అంజయ్య, షేక్.వలి, సింగంశెట్టి వెంకటేశ్వరరావు ను ఎన్నుకున్నారు. అలాగే కార్యదర్శులుగా పల్లపు కోటి స్వామి,పసుమర్తి మేరీ బాబు,తాటిపర్తి మూర్తిరెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎంపిక కాబడిన నేతలు మాట్లాడుతూ పార్టీకి ఇటు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారం, పార్టీ మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామన్నారు. అలాగే తమ నియామకానికి సహకరించిన విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు, మండలంలోని గ్రామాల నేతలకు ధన్యవాదాలు తెలిపారు.

## పొలంలో వర్షానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు



బేస్తవారిపేట, మేజర్ న్యూస్: మండల వ్యవసాయ అధికారి బేస్తవారిపేట మండలంలోని పలు గ్రామాలలో పొలాలు సందర్శించి రైతులతో మాట్లాడుతూ గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు జాగ్రత్తలు పాటించాలని తెలియచేశారు. వర్షపు నీరు చేలలో నిలవకుండా బయటకు వెళ్లేటట్లు గట్లు తెంచుకోవాలని తగు సలహాలు, సూచనలు చేశారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యను పరిష్కరించాలి: ఏఐటియుసి



రేపల్లె, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించే అంతవరకు పోరాటాలు చేస్తామని బాపట్ల జిల్లా ఏఐటీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పడమటి బిక్షాలు, ఏఐటీయూసీ గౌరవాధ్యక్షుడు కన్నెగంటి రమేష్, ఏఐటీయూసీ రేపల్లె ప్రెసిడెంట్ శ్రీరామ్ శెట్టి శ్రీనివాసరావు లు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం రేపల్లె మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా నాయకుల మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కార్మికుల సమస్యలను పరిష్కరించ చకపోతే నవంబర్ 3 నుండి తలపెట్టను న్న మున్సిపల్ సమ్మె విజయవంతం కై సన్నాహంకాలలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా ఆందోళన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్రములోని వివిధ మున్సిపల్ కార్పొరేషన్లో, మున్సిపాలిటీలలోనూ గత రెండు సంవత్సరాలుగా చనిపోయిన కార్మికుల స్థానములో వారి కుటుంబ సభ్యులకు తిరిగి ఔట్సోర్సింగ్ ద్వారా పనుల కల్పనలో జరుగుతున్న జాప్యాన్ని విడనాడాలని, మున్సిపల్ పర్మినెంట్ కార్మికులకు సంబంధించిన పెండింగ్ డి ఎ తదితర బకాయిలను విడుదల చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం 12వ పిఆర్సి ని ప్రకటించాలని, అయ్యార్ 30 శాతం ఇవ్వాలని, కార్మికుల బ్యాంక్ అకౌంట్ నుండి యాక్సిస్ బ్యాంకు లోనికి జీతాలను మళ్లించుకోవాలని కమిషనర్ల ఒత్తిడి నుండి ఆపాలని, తదితర డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.ఈ ధర్నా కార్యక్రమంలో ఎన్ సుబ్రహ్మ ణ్యం, వై వేణు, జి శివ పార్వతి, వి దుర్గాభవాని ఎస్ శివరా మకృష్ణ, మండే శాంత కుమారి, పి కోటయ్య, టి శ్యామల, వై పోతు రాజు, టి. వెంకటరమణ, సుజా త, డి అర్జున్ రావు, ఎస్ శ్రీనివాసరావు, ఎం శం కర్, ఎర్రం శెట్టి వెంకన్న, ఎస్ నాగరాజు, శీలం కోటయ్య, గమాని యేలు, ఇజ్రాయిల్, రాకేష్, తోట సాంబశివరావు మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## కొండారెడ్డికి గొట్టిపాటి లక్ష్మి దంపతులు ఘన నివాళి




తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వెలుగువారిపాలెం గ్రామంలో గురువారం టిడిపి సీనియర్ నాయకులు, తాళ్లూరు మండల మాజీ టిడిపి అధ్యక్షులు కే.శే.శాగం కొండారెడ్డి దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని శాగం కొండారెడ్డి చిత్ర పటానికి దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దర్శి మండల టిడిపి అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాటక కళాపరిషత్ డైరెక్టర్ ఓబుల్ రెడ్డి, టిడిపి నాయకులు మానం రమేష్ బాబు, రాచకొండ వెంకట్రావు, మన్నేపల్లి సొసైటీ చైర్మన్ రమణారెడ్డి (సమర), సంగా తిరుపతిరావు దర్శి నియోజకవర్గంలోని వివిధ హోదాల్లో ఉన్న టిడిపి నాయకులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితులు పాల్గొన్నారు.

## మునిగిన పంటలపై అవగాహన



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని హాజీపురం సీతారాంపురం గ్రామాలలో రైతులతో అధిక వర్షాలకు పంటలలో తీసుకోవలసిన జాగ్రత్తలపై మండల వ్యవసాయ అధికారి వనమా రవికుమార్ అవగాహన కల్పించారు. అల్పపీడన ప్రభావంతో గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు లోనైన పంటలను గ్రామాలలో క్షేత్ర పరిశీలన చేసి వివిధ పంటలలో తీసుకోవలసిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షపు నీరు నిలువ లేకుండా ఎప్పటికప్పుడు నీటిని పొలం నుండి బయటకు పంపే విధంగా రైతులు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఈ క్షేత్ర పరిశీలనలో హాజీపురం, సీతారామపురం గ్రామ వ్యవసాయ సహాయకులు గాయత్రి, భరత్, రైతులు పాల్గొన్నారు.

## రోడ్డు ఇరువైపులా చెట్లను తొలగించండి



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: నిజాంపట్నం నుండి రేపల్లెకు వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు ప్రధాన రహదారి ఇరువైపులా దట్టమైన తుమ్మ చెట్లు పెరిగి రోడ్డుకు అడ్డంగా ఉండటంతో రోడ్లపై వెళ్లే వాహనాలకు ఇబ్బంది కరంగా మారుతున్నాయి. మరి ముఖ్యంగా నిజాంపట్నం మండలం అముదాలపల్లి పంచాయితీ పరిధిలోని కొమరవోలు గ్రామ సమీపం లో ఆర్ అండ్ బి రోడ్డు ప్రక్కనే ఉన్న ఆబాద్ రొయ్యల కంపెనీ సమీపంలో ప్రధాన రహదారి వీరు వైపులా తుమ్మ చెట్లు వేపుగా పెరిగి రోడ్డుపైకి వచ్చాయి. నిజాంపట్నం నుండి రేపల్లెకు ప్రతి నిత్యం వేలాది మంది ప్రయాణికులు, పాద చారులు, బైకులు, ఆటోలు, బస్సు లు, కార్లు, అనేక వాహనాలు వస్తూపోతూ ఉం టాయి. ఈ క్రమంలో ఆ సమీపంలో తుమ్మ చెట్లు రోడ్డికి అడ్డంగా ఉండడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనబడక అనేక మార్లు ఆ ప్రదేశం లో యాక్సిడెంట్లు అయిన సందర్భాలు ఉన్నా యి. ఆర్ అండ్ బి అధికారులకు ఎన్నిసార్లు తెలియజేసిన, మరియు పత్రికలలో వార్తలు వచ్చిన ప్పటికీ స్పందించలేదని ప్రజలు ఆరోపిస్తు న్నారు.

వివరణ: ఈ సమస్యపై ఆర్ అండ్ బి, ఏఈ విద్యాసాగర్ ను వివరణ అడగగా వర్షాలు తగ్గిన వెంటనే చెట్లను తొలగించి సమస్య పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వల్లూరు గ్రామంలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచా లని జిల్లా పంచాయతీ అధికారి యం.వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. మండలంలోని వల్లూరు గ్రామాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన సచివాలయ సిబ్బందితో మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఇల్లు, వీధులలో చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా క్రమం తప్పకుండా క్లాపు మిత్రలకు ఇచ్చి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించి వాటిని క్లాప్ మిత్రులకు ఇంటి వద్దనే వాటిని ఇచ్చి విధంగా చూడాలని తెలిపారు. ప్రతి ఫీలింగ్ కి క్లోరినేషన్ చేసే ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించి నీటి ట్యాంకులను 15 రోజులకు ఒకసారి శుభ్రం చేయాలని తెలిపారు. ఎస్ డబ్ల్యూ పిసి షెడ్డు నిర్మాణాన్ని పూరి చేసి తడి చెత్తను వేర్మి కంపోస్ట్ గా తయారుచేసి సంబంధిత డబ్బులు గ్రామపంచాయతీకి జమ చేయాలని తెలిపారు. అనంతరం సచివాలయ సిబ్బందితో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి శానిటేషన్, స్వామిత్వ, అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించి సచివాలయ సిబ్బంది అందరూ సమిష్టి కృషితో గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయాలని డిపిఓ వెంకటేశ్వరరావు సచివాలయ సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దేవసేన కుమారి, డిప్యూటీ ఎంపీడీవో రామ సుబ్బారావు, పలు అధికారులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్తకు నివాళులర్పించిన ఎమ్మెల్యే ముత్తుముల



రాచర్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని రాచర్ల గ్రామంలో గుండెపోటుతో మృతి చెందిన టీడీపీ కార్యకర్త అచ్చుకట్ల చిన్న ఖాసీం మృతి పట్ల గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి విచారం వ్యక్తం చేస్తూ గురువారం ఉదయం వారి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. తమ కుటుం బానికి పార్టీ అన్నీ విధాలుగా ఉంటుందని భరోసా నిచ్చారు. ఎమ్మెల్యేతో పాటు మండల పార్టీ అధ్యక్షులు కటికే యోగానంద్, దప్పిలి కాశిరెడ్డి, మాజీ సర్పంచ్ భూపని చిన్న కాశయ్య, పఠాన్ సనాఉల్లాఖాన్, సొంటం కళ్యాణ్ రెడ్డి, కోరే కృష్ణ, ఉలాపు శంకర్ నాయుడు, వేల్పుల గంగరాజు తదితరులు నివాళులు అర్పించారు.

# లాడ్జీలు, హోటళ్లలో ఆకస్మికంగా తనిఖీలు

**అనుమానస్పద వ్యక్తులను గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి**





ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్‌రాజు ఆదేశాలతో ఒంగోలులోని లాడ్జీలు, హోటల్స్‌ను పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేశారు. పోలీసు సిబ్బందితో పాటు స్పెషల్ పార్టీ సిబ్బందితో హెూటల్స్, లాడ్జిలు తనిఖీలు నిర్వహించారు. ఒంగోలులోని లాడ్జిలను, హెూటల్స్ రూమ్స్ ను పోలీసులు ప్రతీ గదిని క్షుణ్ణంగా తనిఖీ చేసి, లాడ్జిలలో బస చేసిన వ్యక్తల వివారాలను పరిశీలించి, కొత్త వ్యక్తులను ప్రశ్నిస్తూ వివరాలపై ఆరా తీశారు. లాడ్జిలలోని కంప్యూటర్‌లో ఇతర ప్రాంతాల నుండి వస్తున్న వారి వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. లాడ్జిలలో బస చేసిన వ్యక్తుల చేసిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా అనుమానాస్పద వ్యక్తుల వివరాలు సేకరించి వారి వేలిముద్రలను ఫింగర్ ప్రింట్స్ ఐడెంటిఫికేషన్ ద్వారా తనిఖీ చేసి నేర నియంత్రణకు జిల్లా పోలీసులు పటిష్ట చర్యలు తీసుకుంటున్నారు. హెూటల్ రూమ్స్, లాడ్జీలలో బస చేసే వ్యక్తుల ఐడి కార్డులను పరిశీలించి, సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆధార్ కార్డులు, ఇతర వివరాల కోసం సరైన రిజిస్టర్ నిర్వహించాలని నిర్వహకులకు సూచించారు. బస చేసే వ్యక్తుల రికార్డ్ మెయింటెనెన్స్ చేయని పక్షంలో చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. చట్టవిరుద్ధంగా ఎవరికీ గదులు ఇవ్వరాదని, అనుమానాస్పద వ్యక్తులు లాడ్జిల్లో బస చేసిన సమయంలో పోలీసులకు సమాచారం ఇవ్వాలని, ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు తావిచ్చినా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

## భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి



సంతమాగులూరు మేజర్‌న్యూస్: బంగాళాఖాతంలో ఆగ్నేయ దిశగా కదులుతున్న ఉపరితల ద్రోణి ప్రభావంతో మండలంలో వర్షాలు విస్తారంగా కురుస్తున్న నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తాసిల్దార్ కే రవిబాబు ప్రజలను అప్రమత్తం చేశారు వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కరెంటు స్తంభాల వద్ద పాత మిద్దెల వద్ద నివసించే ప్రజలు జాగ్రత్త ను వహించాలని వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు మండలంలోని ఏల్చూరు గ్రామంలో పొంగిపొర్లుతున్న వాగులు చెరువు ప్రాంతాన్ని ఆయన సందర్శించి పంచాయితీ రెవెన్యూ సిబ్బందికి పలు జాగ్రత్తలు సూచనలు చేశారు.

## కేశవరపాడు, తిమిడితపాడు మధ్య రాకపోకలు నిషేధం



కారంచేడు మేజర్‌న్యూస్: కారంచేడు మండలం కేశవరపాడు, తిమిడితపాడు గ్రామాల మధ్య వాగు ఉధృతంగా ప్రవహిస్తున్న కారణంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశాల మేరకు రెండు గ్రామాల మధ్య రాకపోకలను అధికారులు తాత్కాలికంగానే విప్పేశారు. సందర్భంగా గురువారం రెవిన్యూ, పంచాయతీ, పోలీస్ అధికారులు చేరుకొని వాగుకు రెండు వైపులా రోడ్డు ముళ్ల కంచులు వేసి హెచ్చరికలు జారీ చేశారు. వాగులో నీరు తగ్గేవరకు ఆ గ్రామాల ప్రజలు పూసపాడు, దగ్గుబాడు గ్రామాల రహదారులను వినియోగించుకోవాలని ప్రజలకు అధికారులు సూచనలు చేశారు.

# గ్రానైట్ లారీ బోల్తా తప్పిన ప్రమాదం

**రోడ్లు అధ్వానం - పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు**

**కోట్ల రూపాయలు నిధులన్నా ఆర్.ఎల్.మేజర్ పంచాయతీ**



చీమకుర్తి, మేజర్ న్యూస్: తుఫాన్ కారణంగా కురుస్తున్న భారీ వర్షాలకు ఆర్ ఎల్ పురం వెళ్లే దారిలో రోడ్డు అద్వాన్నంగా తయారయింది. గత రెండు రోజులగా కురుస్తున్న భారీ వర్షాలకు గుంటలలోకి వర్షపు నీరు చేరడంలో ఎక్కడ గుంటలు ఉన్నాయో తెలియక వాహన దారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నాడు. గురువారం గ్రానైట్ రాయి క్వారీ నుంచి గ్రానైట్ ఫ్యాక్టరీకి తరలిస్తుండగా గుంటలో పడడంతో గ్రానైట్ లారీ బోల్తా పడింది. అయితే వర్షం కారణంగా ఎలాంటి ట్రాఫిక్ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. రామతీర్థంబిఆర్.ఎల్.పురం మధ్య గ్రానైట్ లారీలు మూలంగా రోడ్డు అధ్వాన్నంగా మారినా, రోడ్డు వేస్తున్నామన్న ప్రభుత్వం, కనీసం గుంతలు కూడా పూడ్చ లేదు అని స్థానికప్రజలు ఆ రోపిస్తున్నారు. ఈరోడ్ ద్వారా నిత్యం10 గ్రామాలకు ప్రజలు ఆటోలు, ట్రాక్టర్లు, మోటార్ సైకిల్స్, కార్లు ద్వారా ప్రయాణిస్తుంటారు. ఇది ఆర్ & బి రోడ్, వారు పట్టించుకోరు. ఆర్.ఎల్.పురం గ్రామ పంచాయతీకి కోట్ల రూపాయల నిధులు ఉన్నాయి.అవి ఖర్చు చేసి రోడ్డు వేయటానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు అనుమతి ఇవ్వరు, రోడ్లు పాడు చేసే గ్రానైట్ కంపెనీలు పంట్టించుకోరు, ఇక ఈ రోడ్ ఎలా బాగుపడుతుందని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కొంటున్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు అమరవీరుల వారోత్సవాలలో భాగంగా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలీస్ అధికారులు 'లైంగిక నేరాల నుండి మహిళలు - పిల్లల రక్షణలో విద్యార్థుల పాత్ర' అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. జిల్లాలోని వివిధ కళాశాలలు, పాఠశాలల నుండి విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఈ పోటీలలో పాల్గొన్నారు. విద్యార్దులలో ఉన్న ప్రతిభను వెలికితీయటం, పోలీస్ శాఖ పట్ల పూర్తి స్థాయిలో అవగాహన కల్పించడం, పోలీస్ శాఖ పట్ల మంచి దృక్పథం, స్ఫూర్తి కల్పించే సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని జిల్లావ్యాప్తంగా నిర్వహించారు. సమాజ శ్రేయస్సు, భద్రత కోసం పోలీసులు అందిస్తున్న సేవలు, త్యాగాలను వివరించారు. పోలీసుల సేవలు, దైనందిన విధులు, త్యాగాలు పట్ల అవగాహన కలిగి, వాటిని గుర్తించడం చాలా ముఖ్యమని పేర్కొన్నారు.

## నూతనంగా ఇల్లు నిర్మించుకునే వారు దరఖాస్తు చేసుకోవాలి

సంతమాగులూరు, మేజర్‌న్యూస్: మండలంలో నూతనంగా ఇల్లు నిర్మించు కోవాలనుకునే వారు సంతమాగులూరు మండల హౌసింగ్ ఏఈ కార్యాలయాన్ని కానీ గ్రామ సచివాలయంలోని ఇంజనీరింగ్ సహాయకులను గాని సంబంధించి దరఖాస్తు చేసుకోవాలని మండల హౌసింగ్ ఏఈ ఎర్రకోటయ్య తెలిపారు ప్రధానమంత్రి ఆవాస్ యోజన గృహ పథకం కింద ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో ఐదు లక్షల గృహాలు మంజూరు అయ్యాయని గ్రామాలలో ఇల్లు లేని నిరుపేదలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.



## వర్షం తర్వాత వెంటనే చర్యలు తీసుకుంటేనే పంటలకు రక్షణ

**ఉద్యానవన పంటలను పరిశీలించిన హెచ్ఓ కుసుమ**

పామూరు, మేజర్‌న్యూస్: వర్షం తర్వాత వెంటనే చర్యలు తీసుకుంటేనే పంట రక్షణ సాధ్యమవుతుందని ఉద్యానాధికారి కె.కుసుమ అన్నారు. వర్షాల ప్రభావంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో వగ్గంపల్లి గ్రామంలోని మిరప, బత్తాయి తోటలను గురువారం పరిశీలించారు. వర్షానికి ప్రభావితమైన తోటలను పరిశీలించిన కుసుమ రైతులతో సమావేశమై పంటలను రక్షించుకునేందుకు అవసరమైన సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొలాల్లో నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు బయటకు పంపే ఏర్పాట్లు చేయాలన్నారు. వాలిపోయిన మొక్కలను జాగ్రత్తగా నిలబెట్టి వాటి చుట్టూ మట్టిని ఎగదోయాలన్నారు. ఉరకెత్తి తలలు వాలిన మొక్కలకు లీటరు నీటికి 10 గ్రాముల యూరియా ద్రావణం వారంలో రెండుసార్లు పిచికారీ చేయాలి అని తెలిపారు. వడలిన మొక్కలకు లీటరు నీటికి 5 గ్రాముల మెగ్నీషియం సల్ఫేట్ ద్రావణం పిచికారీ చేయడం మంచిదని ఇనుప లోపంతో మొక్కలు పాలిపోయినట్లయితే 10 లీటర్ల నీటికి 50 గ్రాముల ఫెరస్ సల్ఫేట్, ఒక నిమ్మ చెక్క రసం కలిపి పిచికారీ చేయాలని సూచించారు. వర్షం తగ్గిన వెంటనే మైక్రో న్యూట్రియంట్స్ మిశ్రమం (ఒక లీటరుకి 5 (గ్రా), తెగుళ్ల నివారణ మందులు బ్లైట్ టాక్స్ లేదా బావెస్టిన్ (ఒక లీటరుకి 3 (గ్రా) వారానికి రెండు సార్లు పిచికారీ చేయడం వలన తెగుళ్లు అదుపులోకి వస్తాయని ఆమె వివరించారు.

## వైభవంగా దేవతామూర్తుల విగ్రహాలు ఊరేగింపు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన ముండ్లమూరులో గురువారం దేవతామూర్తుల విగ్రహాల ఊరిగింపు కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. శ్రీ పోతురాజు సహిత వీర్లంకమ్మ తల్లి అమ్మవారి ప్రతిష్ట మహెూత్సవంలో భాగంగా రెండవరోజు గ్రామోత్సవం బ్రహ్మోత్సవం ఘనంగా నిర్వహించారు. గ్రామంలో పురవీధులలో మేళతాళాల మధ్య దేవతామూర్తులను ఊరేగింపు నిర్వహించగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం జరగనుంది. అందులో భాగంగా బ్రహ్మశ్రీ ఓరుగంటి సీతారామ శర్మ దుబ్బాకుల నగేష్ శర్మ యజ్ఞ హెూమంలో నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా గ్రామంలో సందడి నెలకొంది.

## ఎన్.ఎస్.పి ఈఈగా విజయలక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్:దర్శి ఎన్.ఎస్.పి ఈఈగా యు.విజయలక్ష్మి గురువారం ఉద్యోగ బాధ్యతలను చేపట్టారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు పరిధిలోని ఓ అండ్ ఎం దర్శి డివిజన్ పరిధిలో నూతనంగా త్రిపురాంతకం డిఈగా పనిచేస్తున్న యు.విజయలక్ష్మి దర్శి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా దర్శి పరిధిలోని డీఈలు యు.అక్బర్ బాషా, బి.పూర్ణచంద్, డిస్ట్రిబూటర్ కమిటీ చైర్మన్‌లు కామిరెడ్డి వెలుగొండరెడ్డి, ఉన్నగిరి కోటేశ్వరరావులు, ఏఈలు శ్రీకాంత్‌రెడ్డి, శివన్నారాయణ, విజయరత్నం సాంబశివరావు, భరత్, ప్రసాద్‌రెడ్డి, కార్యాలయం సిబ్బంది విజయలక్ష్మిని సందర్భంగా కలిసి పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు.





## కుమారుడి వివాహ ఆహ్వాన పత్రికను డిప్యూటీ సీఎంకు అందజేసిన ఎమ్మెల్యే

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ రాజు గురువారం డిప్యుటీ సీఎం, జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ ను కలిశారు. ఈ సందర్భంగా తన కుమారుడి వివాహ మహెూత్సవానికి తప్పకుండ రావాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిని వివాహ ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే నరేంద్రవర్మ రాజు అందజేశారు.



## చందోలు బగళాముఖి ఆలయానికి బాల స్వామీజీ ఆగమనం

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన శ్రీ బగళాముఖి అమ్మవారి ఆలయానికి పెనుగొండ వాసవి పీఠాధిపతులు శ్రీ బాల స్వామీజీ విచ్చేసి శ్రీ అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీదేవి నవ రాత్ర దీక్ష అనంతరం శ్రీ అమ్మవారి దర్శనానికి రావటం జరిగిందని శ్రీ అమ్మవారి కృపతో ఆంధ్ర రాష్ట్రం సస్యశ్యామలంగా సర్వతోముఖ అభివృద్ధిగా ఉండాలని, పాలకులు న్యాయ పరిపాలన చేయాలని అనుగ్రహ భాషణం ద్వారా తెలియపరిచారు. ఈ సందర్భంగా ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ స్వాగతం పలికి అమ్మవారి పూజ పుష్పమాల ప్రసాదములు అందించామని ట్రస్ట్ బోర్డు చైర్మన్ శ్రీ కల కోట చక్రధర్ రెడ్డి ఆలయ ఇవో నరసింహమూర్తి తెలిపారు.

## సముద్ర స్నానాలు చేసే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్



సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్ న్యూస్: కార్తీక మాసంలో సముద్రంలో పవిత్ర స్నానం చేయదలచిన వారు అనుకూలమైన సమయంలో రావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భారీ వర్షాల హెచ్చరిక నేపథ్యంలో వాతావరణ శాఖ హెచ్చరికలను ప్రజలు పరిగణనలోకి తీసుకోవాలన్నారు. సముద్రంలోకి పవిత్ర స్నానం కొరకు వచ్చే ప్రజలు వారి భద్రతను పరిశీలించుకోవాలన్నారు. సముద్రంలో పవిత్ర స్నానానికి వచ్చేవారు అనుకూలమైన సమయం చూసుకోవాలని ప్రజలకు సూచించారు.

# కూటమి పాలనలో రాష్ట్రం ప్రగతిపథం: గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ , ఐటీ విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ బాబు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారంతో డబుల్ ఇంజన్ సర్కారు ఆంధ్ర రాష్ట్రం భారతదేశంనికి దిక్సూచిగా అభివృద్ధి వైపు పరుగులు తీస్తుందని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. అది చూసి ఓర్వలేని జగన్ అండ్ సైకో బ్యాచ్ తప్పుడు ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ గురువారం విమర్శించారు. గత ఐదు రోజులుగా ఆస్ట్రేలియాలో ఆంధ్ర రాష్ట్రంలో పెట్టుబడులు రాబట్టేందుకు వివిధ రంగాలకు ఉతమిచ్చే విధంగా ఎగుమతులు పెంచేందుకు ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేస్తున్న కృషి చూస్తున్నాం. అదేవిధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు యూఏ పర్యటన పెట్టుబడులు ఆకర్షించి ఆంధ్ర రాష్ట్రాన్ని పారిశ్రామిక ఆర్థిక అభివృద్ధి రంగాలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారని డాక్టర్ లక్ష్మి అన్నారు. ఐదేళ్ల నాసిరకం మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుకున్న జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు కల్తీ మద్యం అని కల్లబొల్లి మాటలు చెప్పడం దొంగే దొంగ... దొంగ... అని అరిచినట్లు ఉందన్నారు. మా పార్టీ నేతలు తప్పు చేశారని తెలిస్తే వెంటనే చర్యలు తీసుకున్న సంఘటనలు చూస్తున్నాం. పార్ట్ టైం విజిటర్‌గా రాష్ట్రానికి వచ్చిపోతూ కల్తీ మద్యానికి బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్న జగన్ పెట్టుబడులను అడ్డుకునే ప్రయత్నంలో భాగంగానే ఇలాంటి దుష్ప్రచారాలకు పూనుకున్నారని ప్రజలు జగన్ అండ్ సైకో బ్యాచ్ ప్రచారాలను తిప్పి కొట్టాలని డాక్టర్ లక్ష్మీ పిలుపునిచ్చారు.

# పేదల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా సీఎం రిలీఫ్ ఫండ్





దర్శి, మేజర్‌న్యూస్: అమరావతి బస్సులోనైనా, తుఫాన్ బాధిత ప్రాంత లోనైనా రాష్ట్రానికి పెట్టుబడి తీసుకొచ్చే దానికైనా ఏ దేశమైనా ఎక్కడికైనా వెళ్లి అనుకున్నది సాధించే నాయకుడు చంద్రబాబుఅని, చంద్రబాబు బ్రాండ్ ఆఫ్ ఆంధ్ర కాదని బ్రాండ్ ఆఫ్ ఇండియా అని దరిశి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. డాక్టర్ లక్ష్మీనివాసంలో గురువారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. 62 మంది లబ్ధిదారులకు 44,07,875 రూపాయల చెక్కులు ను డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలోమాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, కురిచేడు, దర్శి, ముండ్లమూరు, తాళ్లూరు, మండల పార్టీ అధ్యక్షులు పిడతల నెమిలయ్య, మారెళ్ల వెంకటేశ్వర్లు, కూరపాటి శ్రీనివాసరావు, మేడగం వెంకటేశ్వర రెడ్డి, దర్శి టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్నా నియోజకవర్గం లోని వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్‌పి కాలువ నీటితో చెరువులను నింపాలి

సూర్య ప్రతినిధి బాపట్ల



ఎన్.ఎస్.పి. కాలువ ద్వారా విడుదలయ్యే నీటితో చెరువులన్నింటిని నింపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. జె.పంగులూరు, మార్టూరు మండలాలలో జిల్లా కలెక్టర్ గురువారం విస్తృతంగా పర్యటించారు. జె.పంగులూరు మండలం రామకూరు చెరువు, మార్టూరులోని తాగునీటి చెరువులను కలెక్టర్ పరిశీలించారు. ఎన్.ఎస్.పి నీటితో కాల్వలను పూర్తిగా నింపాలని కలెక్టర్ చెప్పారు. అద్దంకి నియోజకవర్గంలో 40 చెరువులు ఉండగా, 10 చెరువులు 70 శాతం నిండాయని, మిగిలినవి తక్కువగా ఉన్నట్లు చెప్పారు. యుద్ధ ప్రాతిపదిక చెరువులను నింపే బాధ్యత జల వనరుల శాఖ అధికారులేదేనన్నారు. తాహసిల్దార్లు బాధ్యత తీసుకొని తమ మండల పరిధిలోని చెరువులను నీటితో నింపాలన్నారు. అధికారులు అలసత్వం ప్రదర్శించరాదన్నారు. చెరువులకు నీరు వెళ్లే మార్గం, నిండితే బయటకు వెళ్లే మార్గాలను శుభ్రంగా ఉంచాలన్నారు. ముఖ్యంగా బలహీనంగా ఉన్న చెరువు కట్టలను బలోపేతం చేయాలన్నారు. చిన్న చెట్లను తొలగించి శుభ్రపరచాలన్నారు. ప్రతి చెరువును ఒక ఇంజనీరింగ్ అసిస్టెంట్ పర్యవేక్షించేలా వారిని నియమించాలన్నారు. వర్షాకాలంలో చెరువు కట్టలకు గండ్లు పడకుండా ఇంజినీరింగ్ అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడైనా చెరువులకు సమస్య వస్తే కలెక్టరేట్ లోని కమాండ్ కంట్రోల్ రూమ్ కు సమాచారం అందించాలన్నారు. చెరువులు పొంగి పారుతున్నా, వాగులు పొంగి పారుతుంటే ఆ ప్రాంతాల్లో ప్రాణ నష్టం జరగకుండా ముందస్తుగా నివారణ చర్యలు చేపట్టాలన్నారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పర్యవేక్షించాలని పలు సూచనలు చేశారు. ఆయన వెంట చీరాల ఆర్డీవో టి.చంద్రశేఖర్, తహసిల్దార్లు, జల వనరుల శాఖ ఇంజినీర్లు, తదితరులు ఉన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ తనిఖీలు

సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: డీపీవో సిబ్బంది విధులను సక్రమంగా, సమర్ధవంతంగా నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ తెలిపారు. ఎస్పీ గారు జిల్లా పోలీస్ కార్యాలయంలో పరిపాలన విభాగం లోని స్టోర్, మెసేజ్ సిస్టం రూమ్, సర్వీస్ బుక్ రూమ్, రికార్డు రూమ్ లను గురువారం పరిశీలించారు. ఒక్కోక్క విభాగం యొక్క పనితీరును సంబంధిత అధికారులను అడిగి తెలుసుకుని రికార్డ్సను తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేసారు. ఆయా విభాగాలలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు మినిస్టీరియల్ స్టాఫ్ యొక్క విధుల గురించి ఎస్పీ గారు



ఆరా తీశారు. డీపీవో సిబ్బంది వారి సెక్షన్లలో విధులు సమర్థవంతంగా నిర్వహించేందుకు తగిన సూచనలు చేశారు. ఆయా సెక్షన్ల సిబ్బంది పనితీరును సూపరిండెంట్ లు తరచుగా తనిఖీ చెయ్యాలని, అన్ని ఫైల్స్ పెండింగ్ లేకుండ సకాలంలో పూర్తి చెయ్యాలని, రికార్డ్స్ ను క్రమ పద్ధతిలో ఉంచుకో వాలని ఆదేశించారు. SCRB, NCRB, హ్యూమన్ రైట్స్, ఎస్సీ/ఎస్టీ, మహిళా కమీషన్ మరియు ఇతర కమిషన్ల నుండి వచ్చిన పిర్యాదులను స్వీకరించి రిప్లైలు నిర్ణీత సమయంలో పంపించాలని సూచించారు. సిబ్బంది వారివారి విధులలో అందరూ సమయపాలన పాటించాలన్నారు. విధుల పట్ల అలసత్వం వహించినా, ఫైల్స్ త్వరగా పరిష్కరించకుండా పెండింగ్లో ఉంచినా శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా ఎస్పీ వెంట ఏవో శ్రీనివాసరావు, ఎస్బి సీఐ నారాయణ ఉన్నారు.

## మద్యం షాపులను తనిఖీ చేసిన అసిస్టెంట్ కమిషనర్

దర్శి, మేజర్‌న్యూస్: జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ విభాగం అసిస్టెంట్ కమిషనర్ కె విజయ, అసిస్టెంట ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్, ఎన్ఫోర్స్మెంట్ విభాగం ఒంగోలు ఏ.జనార్ధన్ రావు దర్శి ఎక్సైజ్ స్టేషను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలో ఉన్న ఎక్సైజ్ నేరముల గురించి, పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతి గురించి దర్శి ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్‌కి తగు సూచనలు చేశారు. అనంతరం అసిస్టెంట్ కమిషనర్ దర్శి మున్సిపాలిటీలో ఉన్న మద్యం షాపులను ఆకస్మికంగా తనిఖీ చేసి మద్యం




షాపులలో ఉన్న సేల్స్ చేస్తున్న వ్యక్తులు ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారా మద్యం సీసాలను స్కాన్ చేసి అమ్ముతున్నారా లేదా అని పరిశీలించడమైనది అదేవిధంగా ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారా మద్యం షాపుల్లో ఉన్న సరుకును స్కాన్ చేసి పరిశీలించడమైనది అదేవిధంగా వినియోగదారులకు కూడా ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్' గురించి దాన్ని ఏ విధంగా డౌన్లోడ్ చేసుకోవాలీ, తరువాత ఆ యాప్ ద్వారా మద్యం సీసాల పై ఉన్న క్యూఆర్ కోడ్ను ఏ విధంగా స్కాన్ చేయాలో తరువాత దానిలో వివరాలు ఏ విధంగా కనిపిస్తాయి అని వినియోగదారులకు అవగాహన కల్పించారు.

వినియోగదారులు చాలామంది ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్‌ను వారి వారి ఫోన్లలో డౌన్లోడ్ చేసుకొనేటట్లు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ కే.శ్రీనివాసరావు సిబ్బంది పాల్గొన్నారు.





# జాతీయ రహదారిపైకి నీళ్ళు చేరకుండా చూడాలి

**చదలవాడ చెరువును పరిశీలించిన జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు**

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ : చెరువులో నీళ్ళు జాతీయ రహదారిపైకి రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు ఆదేశించారు. గురువారం భారీ వర్షాల నేపథ్యంలో జేసి, స్థానిక అధికారులతో కలిసి మండలంలోని చదలవాడ గ్రామాన్ని సందర్శించారు. చదలవాడ రామన్న చెరువు గట్టు దెబ్బతిన్న ప్రదేశాన్ని పరిశీలించారు. చెరువులోని నీరు ఒంగోలు – చీరాల జాతీయ రహదారిపైకి రాకుండా ఉన్న సైడు కాలువ ద్వారా వెళ్ళేలా వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, నేషనల్ హైవే అధారిటీ, ఇరిగేషన్‌శాఖ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అలాగే సైడు కాలువలో నిలిచి ఉన్న నీటిని తొలగించి, గుండ్లకమ్మ వాగు వైపు నీటిని సరైన విధంగా మళ్లించాలని అధికారులను ఆదేశించారు. నేషనల్ హైవే అధారిటీ ఇంజనీరింగ్ అధికారులు వెంటనే జేసిబి ఉపయోగించి పనులను ప్రారంభించారు. చెరువు కట్టను పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని, భారీ వర్షాలు పడిన ప్రతిసారి ఇదే సమస్య వస్తున్నదని, శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తులు ఈ సందర్భంగా కలెక్టర్ ను కోరడం జరిగింది. జిల్లా కలెక్టర్ స్పందిస్తూ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాకలెక్టర్ వెంట ఆర్.డి.ఓ లక్ష్మీ ప్రసన్న, ఇరిగేషన్ ఎస్.ఈ వరలక్ష్మి, డ్వామా పిడి జోసెఫ్ కుమార్, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పిసిసి రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డిని కలిసిన శ్రీపతి ప్రకాశం, సతీష్

ఒంగోలు, మేజర్‌న్యూస్: కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డిని విజయవాడలోని కాంగ్రెస్ రాష్ట్ర కార్యాలయం ఆంధ్ర రత్న భవన్‌లో పిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం మర్యాదపూర్వకంగా కలిశారు. బిజెపి ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గాలను ఎలక్షన్ కమిషన్ చేస్తున్న అవకతవకలను పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేపట్టిన ఓట్ చోర్ గద్దె చోడ్ పోరాటానికి మద్దతుగా సంతకాల సేకరణ కార్యక్రమం సమీక్ష సమావేశంలో వైయస్ షర్మిల రెడ్డిని శ్రీపతి ప్రకాశం కలిసి రాష్ట్ర పార్టీ కార్యక్రమాల విషయాలపై చర్చలు జరిపారు. అనంతరం షర్మిలారెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొండెపి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి శ్రీపతి సతీష్ పాల్గొన్నారు.



## సింగర్ చెరువును పరిశీలించిన జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్

పంగులూరు, మేజర్‌న్యూస్: ఇరిగేషన్ చెరువులను ఎప్పటికప్పుడు అధికారులు పరిశీలించి, ఏదైనా సమస్య వస్తే వెంటనే దాన్ని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని బాపట్ల జిల్లా కలెక్టర్ వి.వినోద్‌కుమార్ అన్నారు. పంగులూరు మండలంలోని రామకూరు గ్రామంలో గల సింగర్ చెరువును బాపట్ల జిల్లా కలెక్టర్ వి.వినోద్‌కుమార్ గురువారం సాయంత్రం పరిశీలించారు. చెరువులో ఉన్న నీటి మట్టాన్ని పరిశీలించి చెరువును నూరు శాతం నీటితో నింపాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇరిగేషన్ చెరువు కాబట్టి, నీరు ఎప్పుడూ చెరువులో ఉండే విధంగా చూడాలన్నారు. అవుట్ లెట్ నుండి నీరు వెళ్లటాన్ని ఆయన గమనించి, చెరువు నిండకుండానే నీరును బయటకు పంపడం ఏమిటని ఆయన ఇరిగేషన్ అధికారిని ప్రశ్నించారు. చెరువు 75% మాత్రమే నిండిందని, మిగతా 25 శాతం వెంటనే నిండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మండలంలోని ఇరిగేషన్ చెరువుల పరిస్థితిని గురించి ఆయన ఆరా తీశారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ సీఈవో అద్దంకి నియో జకవర్గం ప్రత్యేక అధికారి పి.బాలమ్మ, చీరాల ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే.స్వరూప రాణి, తాసిల్దార్ శ్రీచరణ్, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ శ్రీనివాస రావు, మండల లెవెల్ అధికారులు, విలేజ్ లెవెల్ అధికారులు పాల్గొన్నారు.

# వర్షాల నేపథ్యంలో ప్రజలకు అండగా నిలవాలి

**ఆస్థి, ప్రాణనష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలి**

**అధికారుల సమీక్షలో ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మి**



దర్శి, మేజర్‌న్యూస్: గత రెండు రోజులుగా తుఫాను నేపథ్యంలో కురుస్తున్న భారీ వర్షాలకు పంటలు, ఆస్తి,ప్రాణ నష్టం జరగకుండా తీసుకో వాల్సిన జాగ్రత్తలపై వ్యవసాయ అధికారులు రైతుల్లో అవగాహన కలిగించే విధంగా పొలంబాట పట్టాలని డాక్టర్ లక్ష్మీ సూచించారు. అత్యవ సరంగా గురువారం తన నివాసంలో వ్యవసాయ అధికారులతో దర్శి టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ సమావేశం నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. ఏ పంటలు వేశారు వర్షాల వల్ల పంటలకు నష్టాలు జరగకుండా రైతులకు ఎప్పటికప్పుడు సూచనలు చేయాలని కోరారు. ప్రభుత్వం చేపట్టిన అత్యవసర సర్వీసులను విని యోగించుకొని పంటలు నష్టపోకుండా చూడాలని కోరారు. వాగులు, వంకలు పొంగిపొర్లె ప్రాంతాల లో లోతట్టు ప్రాంతాలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా వర్షాల వల్ల పంటలు నష్టపోకుండా ఎరువులు, పురుగుమందు లు సకాలంలో అందించాలని కోరారు. కూటమి ప్రభుత్వంలో రైతుల సంక్షేమం అభివృద్ధి ప్రధాన ధ్యేయమన్నారు. తుఫాను హెచ్చరికల నేపథ్యంలో వ్యవసాయ అధికారులు కూడా అప్రమత్తతతో పొలం బాట వెళ్లి రైతుల కోసం రైతుల అభ్యున్నతి కోసం కృషి చేయాలన్నారు. అవసరమైతే తాను కూడా పొలంబాట నడుస్తానని ఆమె వివరించారు. మిర్చి, పొగాకు అపరాల పంటలు నష్టపోకుండా వ్యవసాయ అధికారులు రైతులను ఎప్పటికప్పుడు అప్రమత్తతో తగిన సూచనలు చేయాలని కోరారు. ముఖ్యంగా పంట నష్టాలపై అంచనాలు కూడా రూపొందించి జిల్లా కలెక్టర్ కి నివేదించాలని ఆమె సూచించారు. నష్టపోయిన రైతులకు పరిహారం అందించే బాధ్యత మన ప్రభుత్వం తీసుకుంటుందని అందుకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని కోరారు. వ్యవసాయ అధికారులు, రెవెన్యూ అధికారులు సమన్వయంతో రైతుల సంక్షేమం కోసం అండగా ఉండాలని డాక్టర్ లక్ష్మి కోరారు.

## ప్రభుత్వ వైద్య కళాశాలలో యాంటీ ర్యాగింగ్, ఫోక్సో చట్టాలపై అవగాహన






ఒంగోలు, మేజర్‌న్యూస్ : సమాజంలో ఆదర్శంగా నిలవాల్సిన విద్యార్థులు విపరీత ధోరణుల పట్ల ఆకర్షితులు కావద్దని, రాగింగ్ రుగ్మతలకు దూరంగా వుండాలని సీనియర్ సివిల్ జడ్జి లీగల్ సర్వీసెస్ అథారిటీ షేక్ ఇబ్రహీం షరీఫ్ వైద్య విద్యార్థులకు ఉద్బోధించారు. ఒంగోలు వైద్య కళాశాల వైద్య విద్యార్థులకి నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కళాశాల ప్రిన్సిపాల్ డా అశోక్ కుమార్ అధ్యక్షత వహించారు. యాంటీ ర్యాగింగ్ ఫోక్సో చట్టాలపై ఆయన అవగాహన కల్పించారు. ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఒక సారి కేసు నమోదు అయితే భవిష్యత్ నాశనం అవుతుందని అన్నారు.

# ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి

**ఉత్తమ ఉద్యోగుల అభినందన సభలో ఆర్టీసీ డిఎం ద్వారకా తిరుమలరావు**

**గిద్దలూరు ఆర్టీసీ డిపోను మరింత అభివృద్ధి చేయాలి ఎమ్మెల్యే ముత్తుముల**

**తక్షణమే ఆర్టీసీ అభివృద్ధికి రూ.2 కోట్లు మంజూరు చేసిన ఆర్టీసీ ఎండీ ద్వారకా**



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ఆర్టిసి ఎండి సి.హెచ్.ద్వారకా తిరుమలరావు పేర్కొన్నారు. గిద్దలూరు ఆర్టీసీ డిపోలో నిర్వహించిన ఉత్తమ ఉద్యోగుల అభినందన సభలో రాష్ట్ర ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మొదటగా ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణాన్ని పరిశీలించి, డిపో ప్రాంగణంలో పూలమొక్కలను నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. గత వైసీపీ పాలకులు కేవలం తమ స్వార్థం కోసం ఆర్టీసీ విలీనం పేరుతో ఆర్టీసీ కార్మికులను వయవంచన చేశారని కార్మికుల ఖాతాల్లోని పిఎఫ్ నగదును సైతం కాజేశారన్నారు. గిద్దలూరు ఆర్టీసీ డిపోను గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే అభివృద్ధి చేశానని, ప్రస్తుతం గిద్దలూరు ఆర్టీసీ డిపోను మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని, ప్రయాణికులకు విశ్రాంతి, గదులు మరియు మరుగుదొడ్లు, ఆర్టీసీ కార్మికులకు విశ్రాంతి గదులు ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని ఎండీని కోరగా తక్షణమే స్పందించిన ఎండీ ద్వారకా తిరుమల రావు గిద్దలూరు ఆర్టీసీ డిపో అభివృద్ధికి రూ. 2 కోట్లు మంజూరు చేశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ కార్మికులు గిద్దలూరు ప్రజల తరుపున ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జోన్ ఆర్టీసీ కార్పొరేషన్ చైర్మన్ సురేష్ రెడ్డి, నెల్లూరు జోన్ ఈడీ రాజేంద్ర ప్రసాద్, ఆర్టీసీ ఈడీఓ అప్పలరాజు, ఈడీఈ చెంగల్‌రెడ్డి, జనసేన ఇన్చార్జ్ బెల్లంకొండ సాయిబాబు, ఆర్టీసీ ఇన్చార్జ్ డీఎం మౌనిక, గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, సొసైటీ బ్యాంక్ చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, ఆర్టీసీ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# వర్షాలకు దెబ్బతిన్న పత్తి పంట పరిశీలించిన ఎమ్మెల్యే కందుల



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్. అధిక వర్షాలకు దెబ్బతిన్న ప్రత్తి పంటను, చింతకుంట్ల, బడే ఖాన్ పేట గ్రామంలో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మరియు వ్యవసాయ శాఖ సిబ్బంది దెబ్బతిన్న ప్రత్తి పంటను సందర్శించారు. ఈ వర్షాలు వల్ల పత్తి పంట నష్టం ఎక్కువ జరిగిందని, అదేవిధంగా వ్యవసాయ అధికారులను అన్ని దెబ్బతిన్న పంటలను పరిశీలించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. అలాగే ఈ విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి వ్యవసాయశాఖమంత్రి దృష్టికి తెలియపరుస్తామని కూడా చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ అయినటువంటి మాలపాటీ. వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. సహాయ వ్యవసాయ సంచాలకులు డి.బాలాజీ నాయక్ వారు రైతులతో మాట్లాడుతూ బాడవ నేలల్లో పంట పొలాల్లో నిల్వ ఉన్న నీటిని త్వరితగతంగా నీటిని బయటకు పంపించాలని తగు సలహాలు, సూచనలు చేశారు. ఈ పంట పరిశీలన కార్యక్రమంలో మార్కాపురం మండల వ్యవసాయ అధికారిని కే.బుజ్జి బాయి, ఏఈ ఓ.సునీల్ నాయక్, స్థానిక విఏఏలు, ఎంపీఈఓలు పాల్గొన్నారు. వ్యవసాయ శాఖ సిబ్బంది అందరూ కష్టకాలంలో రైతులకు అండగా ఉండాలని ఏడిఏ బాలాజీ నాయక్ ఆదేశించారు.

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులోని నిందితులకు జైలు శిక్ష, జరిమానా

ఒంగోలు, మేజర్‌న్యూస్ : బాధితురాలను పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేసిన అట్రాసిటీ కేసులోని నిందితుడికి జీవిత ఖైదు, రూ.35,000 జరిమానా, వారి తల్లిదండ్రులకు రెండు సంవత్సరాలు జైలుశిక్ష, ఒక్కొక్కరికి రూ.10,000 జరిమానాను ఒంగోలు న్యాయస్థానం విధించింది. ముగ్గురు నిందితులకు శిక్ష పడేలా సమర్థవంతంగా విచారణ జరిపి విధులు నిర్వహించిన పోలీస్ అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ప్రత్యేకంగా అభినంచారు. వివరాల్లోకి వెళితే బేస్తవారిపేట గ్రామం, మండలానికి చెందిన నిందితుడు దూదేకుల సైదావలి(22), తండ్రి ఖాదర్ వలి, బాధితురాలు (24)తో పరిచయం పెంచుకున్నాడు. 2020 సంవత్సరం నుండి ప్రేమిస్తున్నానని నమ్మించి, పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి ఆమెను మోసం చేశాడు. ఈ నేపథ్యంలో బాధితురాలితో సన్నిహితంగా ఉంటూ, బాధితురాలు అదే విషయాన్ని పెద్దలకు చెప్పగా పెద్దలు నిందితుడు కుటుంబంతో చర్చలు జరిపారు. చర్చల సమయంలో నిందితుడు సైదావలి, అతని తండ్రి ఖాదర్‌వలి(48), తల్లి కాశమ్మలు (39) బాధితురాలు ఎస్సీ మాల కులానికి చెందినవారైం దున ఆమెను వివాహం చేసుకోబోమని పేర్కొంటూ, నువ్వు చేసేది చేసుకోమని బెదిరించారు. తదుపరి భాదితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కంభం పోలీస్ స్టేషన్‌లో కేసునమోదయింది. అప్పటి ఎస్సై వి.నాగమల్లేశ్వర రావు కేసు నమోదు చేయగా, అప్పటి మార్కాపురం డిఎస్పీ ఎం.కిశోర్ కుమార్ అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టి, నిందితులను అరెస్టు చేసి రిమాండుకు పంపి, అనంతరం కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. అనంతరం పబ్లిక్ ప్రాసిక్యూటర్ వై ప్రశాంతి కుమారి ప్రాసిక్యూషన్ తరుపున వాదించారు. పోలీస్ సిబ్బంది సాక్షులను కోర్టులో సమయాను సారం హాజరు పరుస్తూ జిల్లాఎస్పీ మార్గదర్శకత్వంలో పటిష్టమైన గుడ్ ట్రయల్ మానిటరింగ్ ద్వారా సమర్థవంతంగా విచారణ నడిపి సరైన సాక్ష్యాధారాలతో నిందితులపై నేరనిరూపణ చేసినందున తేది 23.10.2025న సెషన్స్ జడ్జి టి.రాజా వెంకటాద్రి ఏ1 నిందితుడికి జీవిత ఖైదు, రూ.35,000 జరిమానా, ఏ2, ఏ3 నిందితులకు రెండు సంవత్సరాలు జైలు శిక్ష, ఒక్కొక్కరికి రూ.10,000లు జరిమానా విధిస్తూ తీర్పు నిచ్చారు. సదరు కేసులో సరైన సాక్ష్యాధారాలు కోర్టులో ప్రవేశపెట్టి సమర్థవంతంగా ట్రయల్ మానిటరింగ్ చేసి నిందితుడు శిక్షించబడటంలో క్రియాశీలక పాత్ర పోషించిన అప్పటి మార్కాపురం డి.యస్.పి.ఎం. కిశోర్‌కుమార్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ వై.ప్రశాంతి కుమారి, ప్రస్తుతం టంగుటూరు ఎస్సై వి.నాగ మల్లేశ్వరరావు, కోర్టు లైజన్ హెడ్ కానిస్టేబుల్ ఎ. శ్రీనివాసులు, కానిస్టేబుల్ ఎం.హరికృష్ణలను ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ప్రత్యేకంగా అభినందించారు.



## సిద్దవరంలో ఉరకేత్తిన వేరుశనగ పంటను పరిశీలించిన ఏవో

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్:మండలంలోని సిద్దవరం గ్రామంలో గురువారం భారీ వర్షాలకు దెబ్బతిన్న వేరుశనగ పంటను మండల వ్యవసాయ అధికారి పరిశీలించారు. గ్రామంలో మొత్తం 8 మంది రైతులు 17 ఎకరాలలో వేరుశనగ పంటను సాగు చేసారు. గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు వేరుశనగ పంట మొలకలు వచ్చి నష్టం వాటిల్లింది. నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని వ్యవసాయ అధికారి కే ప్రకాష్ రావు తెలిపారు.అదేవిధంగా మండలంలో ఎక్కడైనా పంటలు ఈ వర్షాలకు దెబ్బ తిన్నట్లయితే వాటిని కూడా అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు చినబాబు, మల్లికార్జున,వ్యవసాయ విస్తరణ అధికారి విక్రమ్, రైతులు పాల్గొన్నారు.

## రైతుల నుంచి బలవంతపు భూసేకరణ వద్దు



సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలోని మామిళ్లపల్లి కుందుర్రు గ్రామాల నుండి మరియు బల్లికురవ మండలంలోని ఎస్ఎల్ గుడిపాడు గ్రామాల నుండి సోలార్ ప్రాజెక్టు నిర్మాణానికి రైతుల నుండి ప్రభుత్వం బలవంతపు భూసేకరణ చేయవద్దని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని మామిళ్ళపల్లి గ్రామంలో రైతు సంఘాల వ్యవసాయ కార్మికసంఘాల నాయకులు గురువారం పర్యటించారు. కొంతమంది రైతులు భూసేకరణకు తమ వ్యతిరేకంగా ఉన్నామని తెలియజేయగా రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం బలవంతపు భూసేకరణ విధానాన్ని మానుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఇంకా ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా రైతు సంఘం కార్యదర్శి తలపునేని రామారావు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తంగిరాల వెంకటేశ్వర్లు మామిళ్ళపల్లి గ్రామానికి చెందిన రైతులు పాల్గొన్నారు.

## నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మండల తెలుగు యువత అధ్యక్షులు



పొదిలి, మేజర్ న్యూస్: పొదిలి సర్కిల్ కార్యాలయంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నూతన బాధ్యతలు చేపట్టిన రాజేష్‌కుమార్‌ను పొదిలి మండల తెలుగు యువత అధ్యక్షులు షేక్ కాలేశా మర్యాదపూర్వకంగా గురువారం కలిసి సాలువ కప్పి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొదిలి నగర పంచాయతీ ఎస్సీ సెల్ అధ్యక్షులు జ్యోతి మల్లికార్జున, యువ నాయకులు షేక్ రబ్బాని, ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## మాజీ వైసిపి అధ్యక్షురాలు షేక్ నూర్జహాన్‌కు అభినందనలు తెలిపిన దివ్యాంగుల విభాగం నాయకులు



పొదిలి,మేజర్ న్యూస్ : జిల్లా మహిళా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీగా నియమితులైన పొదిలి పట్టణ మాజీ వైఎస్సార్సీపీ అధ్యక్షురాలు షేక్ నూర్జహాన్ బేగంకు వైఎస్ఆర్సిపి దివ్యాంగుల విభాగం అధ్యక్షులు చేవెళ్ల ఆంజనేయులు, పీవీ నరసింహారావు శ్రీనులు సాలువ కప్పి శుభాకాంక్షలు తెలిపారు.నూర్జహాన్ నాయకత్వంలో మహిళా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావాలని, భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.

## టిడిపి మండల పార్టీ కన్వీనర్‌గా మేకల వలరాజు యాదవ్ ఏకగ్రీవ ఎన్నిక



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షునిగా మేకల వలరాజును తెలుగుదేశం పార్టీ అధిష్టాన వర్గం ఏకగ్రీవంగా ఎంపిక చేసింది. రెండోసారి కూడా మేకల వలరాజుయాదవ్‌ని మండల పార్టీ అధ్యక్షుడిగా ఎంపిక చేయడం మండలంలోని బీసీ వర్గాలు హర్షవర్తం చేస్తున్నాయి. ఈ సందర్భంగా వలరాజు యాదవ్‌ని సూర్యప్రతినిధి ప్రశ్నించగా పార్టీకి విధేయతగా ఉంటూ క్రమశిక్షణతో అందరికీ అనుకూలంగా ఉండటం వల్ల తనకు ఈ పదవి బాధ్యతలు అప్పజెప్పడం తనకు పార్టీ మండల బాధ్యతలు అప్పజెప్పడం తనకెంతో సంతోషంగా ఉందని తనపై అధిష్టానం పార్టీ బాధ్యతను క్రమశిక్షణతో అందరికీ అందుబాటులో ఉండి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తారని తనకి పదవి ఇచ్చినందుకు ఎర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గూడూరి ఎగూడూరి ఎలక్షన్ బాబు ఎరిక్షన్ బాబుకు వలరాజు యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.

## గొట్టిపాటి లక్ష్మీని కలసిన ఎన్ఎస్‌పి ఈఈ



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మిని ఎన్ఎస్‌పి ఈఈ విజయలక్ష్మి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈఈగా గురువారం బాధ్యతలు స్వీకరించిన అనంతరం దర్శి టిడిపి ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మీని మర్యాదపూర్వకంగా కలిశారు. వారితో పాటు టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, దర్శి మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, ఎఈలు నియోజకవర్గంలోని వివిధ హోదాల్లో ఉన్న టిడిపి నాయకులు పాల్గొన్నారు.




## నిత్య విద్యార్థిలా వైద్యులు ఉండాలి

### ప్రభుత్వ వైద్య కళాశాలలో ఘనంగా ఫ్రెసర్స్ డే వేడుకలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు వైద్య కళాశాల విద్యార్థులు రాష్ట్రంలో అన్ని కళాశాలల కంటే ఒంగోలు వైద్య కళాశాల విద్యార్థులు ఆదర్శంగా నిలవాలని, సమాజంలో నిత్య విద్యార్థిగా ఉన్నప్పుడే మంచి వైద్యులుగా రానించ వచ్చునని ఒంగోలు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. అశోక్ కుమార్ పిలుపు నిచ్చారు. ఒంగోలు 2025 ఎంబిబిఎస్ బ్యాచ్ విద్యార్థుల ఫ్రెషర్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో విద్యార్థుల తల్లదండ్రుల పాల్గొన్నారు. వైద్య వృత్తి కెరీర్‌గా చూడకుండా సేవగా పరిగణించి పేద ప్రజలకు సేవ చేయాలి అని జిజిహెచ్ సూపరిండెంట్ డా. మాణిక్యరావు అన్నారు. మంచీ క్రమ శిక్షణతో ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. లక్షల్లో పోటీ పడితే డాక్టర్ అయ్యే అదృష్టం కొందరికే దక్కుతుంది అని జిజిహెచ్ డిప్యూటి సూపరిండెంట్ డా. కిరణ్ కుమార్ అన్నారు. సమాజం పై మన ప్రభా వం అధికంగా ఉంటాయి కాబట్టి ప్రతి విషయంలో జగురూకథతో ఉండాలన్నారు.


## నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్‌ను కలిసిన హల్చల్ జహీర్



పొదిలి, మేజర్‌న్యూస్: పొదిలి సర్కిల్ కార్యాలయంలో నూతన బాధ్యతలు స్వీకరించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజేష్‌కుమార్‌ను మర్యాద పూర్వకంగా గురువారం పొదిలి జనసేన నాయకులు హల్చల్ జహీర్ కలిసి బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జనసేన యువ నాయకులు నాగార్జున,మదర్ వలి తదితరులు పాల్గొన్నారు.

# పట్టా భూమిగా మారిన అసైన్డ్ భూమి







- కర్లపాలెం తహసీల్దార్ కార్యాలయ నిర్వాహకం
- అధికారుల తీరుపై మండల ప్రజల్లో చర్చనీయం

కరపాలెం, మేజర్‌న్యూస్: సీలింగ్ చేసిన భూమి ,డి కె ల్యాండ్ ను పట్టాభూమిగా మార్చి ఆన్లైన్ రికార్డులో పట్టాభూమిగా నమోదు చేసిన ఘటన కర్లపాలెం తహసీల్దార్ కార్యాలయంలో జరిగింది. సీలింగ్ ల్యాండును డికె పట్టాలను మార్చే హక్కు తహసీల్దార్ కార్యాలయానికి లేకపోయినప్పటికి డికె పట్టాల భూమి వేరే వ్యక్తుల పేరున పట్టాభూమిగా రికార్డులో నమోదు కావటంపై సదరు కర్లపాలెం తహసీల్దార్ కార్యాలయ అదికారుల తీరుపై రెవెన్యూ వర్గాలలోను,మండల ప్రజలలోనూ తీ వ్ర చర్చనీ యాంశమైంది. మండలంలోని పేరని గ్రామంలో సర్వేనెంబరు 550, 552/4లో 5.15 ఎకరాల భూమిని తెనాలి ఆర్టీవో ఉత్తర్వుల మేరకు ప్రభుత్వం సీలింగ్ లోకి ఆ భూమిని తీసుకొని ఆర్సినెంబరు 1669/75/బి ప్రకారం ఒక మాజీ సైనికునికి మరో నలుగురు నిరుపేదలకు అప్పటి మార్కెట్ విలువ ప్రకారం డికె పట్టాలు అందజేశారు. మాజీ సైనికుడు శీలం కోటిరెడ్డికి ఎకరం, కంతేటి సోమయ్యకు ఎకరం, యాటగిరి చెంచయ్యకు ఎకరం,డబ్బుకుటి సుబ్బారావుకు ఎకరం, ఆనందరావు కుటుంబానికి ఎకరం చొప్పున మార్చి 12 1992 వ సంవత్సరంలో అప్పటి కర్లపాలెం తహసీల్దార్ నుండి పేదలకు పట్టాలు వంపిణి చేశారు. ఇదిలా ఉండగా 2025 ఆక్టోబరు మాసం లో మాజీ సైనికుడు శీలం కోటిరెడ్డి ది మాత్రం 550 సర్వే నెంబర్లో డి కె పట్టాగా నమోదై ఉంది .కర్లపాలెం మండలం పేరలి రెవెన్యూ గ్రామానికి చెందిన అడంగల్ రికార్డులలో 550,552/4 లో ఇతరులు ఉన్నచోట అదే గ్రామానికి చెందిన పేరలి వంశీకృష్ణ అనే పేరును తొలుత నమోదు చేశారు. అపేరు నమోదు చేసిన కొన్ని గంటల వ్యవధిలోనే రిజిస్ట్రేషన్ కార్యాలయం దఖలు రిజిస్ట్రేషన్ ద్వారా వంశీ కృష్ణ భార్య పేరలి లక్ష్మీ సుజాత పేరుతో రిజిస్ట్రేషన్ జరిగింది. వెంటనే ప్రభుత్వం నూతనంగా విడుదల చేసిన ఆటో మ్యుటేషన్ ద్వారా ప్రస్తుతం ఆన్లైన్లో ఉండవలసిన సిలింగ్ డి కె పట్టా భూమి స్థానంలో అక్రమంగా పేరలి లక్ష్మీ సుజాత పేరుతో పట్టాభూమిగా మారింది. రాష్ట్ర వ్యాప్తంగా గత 10 రోజులుగా ఆన్లైన్ లో ముఖ్యంగా వ్యవసాయ భూముల విషయంలో ఇతరులు అనే అంశాన్ని కదిలించవద్దని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈనేపథ్యంలో సీలింగ్ తీసుకున్న అసైన్డ్ భూమి పట్టాదారు భూమిగా ఏలా మారింది. దీంతో తహసీల్దార్ కార్యాలయం వ్యవహరించే తీరుపై ప్రజల్లో చర్చ జరుగుతుంది. సోషల్ మీడియాలో కర్లపాలెం తహసీల్దార్ కార్యాలయం చేతివాటం అంటూ వార్తలు హల్చల్ చేస్తున్నాయి. స్థానిక వి ఆర్ ఓ రాజును అడగగా అసలు ఈవిషయమే నాయ తెలియదని తెలిపారు. సీలింగ్ లో తీసుకున్న అసైన్డ్ భూమి పెద్దల పేరుతో పట్టా భూమిగా ఏ విధంగా మారింది అనే అంశంపై జిల్లా కలెక్టర్ పూర్తి స్థాయి విచారణ జరిపి అక్రమాలు పాల్పడిన వారిపై కఠిన చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై తహశీల్దార్ షాకిర్ పాషాను వివరణ కోరగా ఇది నేనేమి చేయలేదని కలెక్టర్ కార్యాలయానికి నివేదిక మాత్రమే పంపానన్నారు.



## సచివాలయాన్ని ఎంపిడివో సత్యం తనిఖీ

కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామపంచాయతీలో గల గ్రామ సచివాలయాన్ని స్థానిక ఎంపీడీవో ఎస్.సత్యం గురువారం నాడు డిప్యూటీ ఎంపీడీవో జేసిహెచ్ చెన్నారావుతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలోని సిబ్బంది హాజరు పట్టిని, మూమెంట్ రిజిస్టర్ను, రికార్డులను పరిశీలించి సిబ్బందికి సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. సచివాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న వ్యక్తి గత మూడు రోజులుగా రిజిస్టర్లో సంతకాలు లేకపోవటమేంటని కార్యదర్శిని అడిగి సదరు సిబ్బందితో వివరణ కోరమని తెలియజేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన సర్వేలను ఎప్పటికప్పుడు చేస్తూ ప్రభుత్వ సంక్షేమాన్ని ప్రజలకు అందచేయడానికి బాధ్యతగా విధి నిర్వహించాలని, రికార్డుల నిర్వహణను సక్రమంగా ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు. సచివాలయ సిబ్బంది డిడిఓ కు అందుబాటులో ఉంటూ పై అధికారులు తెలియపరిచిన సర్వేలను ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూ నివేదికలను అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.




## వరినాట్లు వేసి వినూత్న నిరసన

పామూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని సిఎస్ పురం రోడ్డులో కరెంట్ ఆఫీస్ సమీపంలోని ఆర్అండ్‌బి రోడ్డులో గుంతలు ఏర్పడి వర్షాలతో నీరు నిలిచి ప్రజలకు, వాహనదారులకు నరకయాతనగా మారిందని వెంటనే తారురోడ్డు ఏర్పాటు చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గురువారం చెరువుల తలపిస్తున్న నీటి గుంతలో వరి నాట్లు వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు సయ్యద్ హనీఫ్ మాట్లాడుతూ ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నా అధికారులు కనీస స్పందన చూపడం లేదన్నారు. వెంటనే గుంతలు పూడ్చి తారు రోడ్డు వేయాలన్నారు. ప్రభుత్వం, ఆర్అండ్‌బి అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొమ్మల పాటి మాల్యాద్రి, మండల కార్యదర్శి షేక్ ఖాదర్‌బాషా, గౌస్‌భాషా, సిహెచ్. వెంకటేశ్వర్లు, కె.శంకర్, అల్లాబక్ష్, పి.శ్రీను, సయ్యద్ షర్మిల, సయ్యద్ రమీజా, వైవి.నారాయణ, షేక్ మహబూబ్, పీరా తదితరులు పాల్గొన్నారు.



## డ్రైనేజి పూడికతీత పరిశీలించిన టిడిపి నేతలు

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని 2,8,9 వార్డులలో డ్రైనేజి కాలువల్లో పూడికతో నిండి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని పట్టణ టిడిపి అధ్యక్షులు షేక్ ఫిరోజ్ ,టీడీపి నాయకులతో కలిసి మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. గురువారం మున్సిపల్ పారిశుధ్య కార్మికులు డ్రైనేజి కాలువల్లో పూడిక తీసే పనులు చేపట్టారు. పూడిక తీసే పనులను పట్టణ టీడీపి అధ్యక్షులు షేక్ ఫిరోజ్ వార్డుల్లోని టీడీపి నాయకులతో కలిసి పరిశీలించారు. టిడిపి నాయ కులు షేక్ జంషీర్ అహ్మద్, రీటా ఫయాజ్, గయాజ్, పచ్చవ చం ద్రశేఖర్, షేక్ కరిముల్లా, ఈదర రవికుమార్, చంద్ర ఉన్నారు.

## మండల టిడిపి అధ్యక్షుడిగా పోట్ల గోవిందు



పుల్లలచెరువు, మేజర్ న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో యర్రగొండపాలెం నియోజకవర్గ ఇంచార్జి రాష్ట్ర అధికార ప్రతినిధి గూడూరి ఎరిక్షన్ బాబు సహకారంతో, పుల్లలచెరువు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా పోట్ల గోవిందు మొదటిసారిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా టిడిపి కార్యకర్తలు, స్థానిక నాయకులు కొత్త అధ్యక్షుడిని అభినందించారు. మండలంలో పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పోట్ల గోవిందు తెలిపారు. పార్టీ ఆదేశాల మేరకు ప్రతి గ్రామ స్థాయిలో కార్యకర్తలను చైతన్యపరచి, టిడిపి విజయ పథంలో ముందుకు సాగిస్తామని ఆయన హామీ ఇచ్చారు. మండలం లోని పలువురు నేతలు, కార్యకర్తలు ఈ ఎన్నికను హర్షించారు.

## రామసముద్రం, మిట్టపాలెంలో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలో ఎంపీడీవో రాజ్ కుమార్ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా రామసముద్రం మిట్టపాలెం గ్రామాలను సందర్శించి, వీధులలో సంచరించి వచ్చిన ప్రజలతో మాట్లాడుతూ గృహాలలో ఉన్న వ్యర్థాలను ఎక్కడ అంటే అక్కడ వీధులవెంబడి పడేయకుండా, అంటురోగాల భారిన పడకుండా మీవద్దకు వచ్చే బండ్లమీద వేసి, అంటువ్యాధులు ప్రభలకుండ వ్యక్తిగత శ్రద్ధ ప్రతి ఒక్కరూ తీసుకోవాలి అని అయన తెలియజేశారు. తదుపరి డిప్యూటీ ఎంపీడీవో మాకినేని మురళి మాట్లాడుతూ మీ వద్ద ఉన్న చెత్తను తడి చెత్తను, పొడి చెత్తను వేరు చేసి రిక్షాలకు వేసినట్లయితే డంపులో వేరు చేయడం సులభతరం అవుతుందని, తద్వారా దానిని మరో రకంగా, ఎరువుగా ఉపయోగించుకోవడం వీలవుతుం దని, అంతిమంగా మీ పరిసరాలు శుభ్రంగా ఉంటాయని, అందువల్ల అంటురోగాలనేవి మీదరిచేరవు, కాబట్టే ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని అయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఎంపీడీఓ రాజకుమార్ తోపాటు డిప్యూటీ ఎంపీడీఓ మురళి, రామసముద్రం ఎంపీటీసీ జె.ఇమ్మాను యేల్, పంచాయతీ సెక్రెటరీ జెవి రమణమ్మ, మిట్టపాలెం గ్రామ సర్పంచి జెడ్డా నారాయ ణమ్మ, పంచాయతీ సెక్రెటరీ పగడాల శ్రీనివాసులు, గ్రామ నాయకులు యలమర్తి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## సజ్జ కంకులు నీటి పాలు - సజ్జ రైతులను ఆదుకోవాలి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: గత రెండు రోజుల నుంచి మండలంలో కురిసిన భారీ వర్షాలకు సజ్జ రైతులు కష్టం వర్షానికి నేలపాలు అయినదని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఆరుకాలం పండించి పంట చేతికి వచ్చిన తర్వాత వర్షం కారణంగా కంకులు మండేలలోనీ మొగులూరు, వెలిగండ్ల మరపుగుంట్ల మోటుపల్లి ఇమ్మడి చెరువు, వెదుళ్ళ చెరువు, గుడిపాటి పల్లి జాల్లపాలెం, రాళ్లపల్లి, తదితర గ్రామాల్లో సజ్జ కంకులు తడిసి ముద్ద కావడంతో మొలకలు వచ్చి పంట మొత్తం నష్టం జరిగింది రైతులు తాము పండించిన పంట వర్షానికి పూర్తిగా నష్టం జరుగుతుందని ప్రభుత్వం తమను ఆదుకోవాలని వారు వేడుకుంటున్నారు. పంటకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని రైతులు ఆవేదన చెందుతున్నారు. సజ్జ పంట నష్టా కాంచన ఉన్నత అధికారులకు తెలియజేస్తామని వ్యవసాయ అధికారి తమ్మినేని శిల్ప తెలిపారు.

**ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి**
**- జడ్పిటిసి గుంటక తిరపతి రెడ్డి**

ప్రభుత్వం రైతులను ఆదుకొని నష్టపరిహారాన్ని ప్రకటించాలని వెలిగండ్ల జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. సంవత్సరానికి రెండు పంటలు పండితే ఒక్క పంట కూడా రైతుల చేతికి రావడం లేదని వారు అన్నారు వెంటనే అధికారులు చొరవ చూపి నష్టపరిహార అంచనాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.



## భక్తులు ఆంజనేయుని మాలాదీక్ష స్వీకరణ

అద్దంకి మేజర్‌న్యూస్: శింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి మాలా దీక్షను 35 మంది భక్తులు గురువారం స్వీకరి ంచారు. కార్తీకమాసంలో 41 రోజుల పాటు ఈ దీక్షను భక్తులు స్వీకరిస్తుంటారు అన్ని రకాల స్వాముల తోపాటు అంజన్న మండల మాలాదీక్ష కూడా స్వీకరిస్తుంటారు. అద్దంకి, ప్రకాశం జిల్లా దర్శి పట్టణాలకు చెందిన భక్తులు పెద్దఎత్తున తరలి వచ్చారు. ఆలయ పూజారి ఎస్.ఎస్.ఆర్. ఆచార్యులు, చంద్రశేఖర్ నేతృత్వంలో పాలకమండలి ఛైర్మన్ చుండూరి మురళీసుధాకరరావు తో పాటు 50 మంది భక్తులు మాలాదీక్ష స్వీకరించారు. దీక్షాపరులు 41 రోజుల అనంతరం డిసెంబరు 3వ తేదీ ఆలయం వద్ద విరమణ చేయనున్నారు. దీక్షాపరులు తొలుత ఆలయ ప్రదక్షిణ, గర్భాలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. అర్చకుల సమక్షంలో దీక్ష స్వీకరించారు. నవంబరు 12న అర్ధమండల దీక్ష తీసుకునే భక్తులకు అవకాశం ఉంటుందని అర్చకులు వెల్లడించారు.

## మద్యం కొనుగోలుపై క్యూఆర్ కోడ్ స్కాన్‌పై

# తెదేపా నేతల అవగాహన ర్యాలీ




కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రభుత్వం అక్రమ మద్యం అరికట్టే క్రమంలో నూతనంగా ప్రవేశపెట్టిన క్యూఆర్ కోడ్‌పై పట్టణ టీడీపి ఆధ్వర్యంలో గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. మద్యం దుకాణం వద్ద వినియోగదారులకు బాటిల్‌పై ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పట్టణ టీడీపి అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ మాట్లాడుతూ తాడేపల్లి ప్యాలెస్‌లోనే కల్తీ మద్యం ఫార్ములా రూపకల్పన జరిగిందని విమర్శించారు. తమ అవినీతి, అక్రమాలను, పాపాలను ఎదుటి వారిపై నెట్టడంలో జగన్ అండ్ కో పిహెచ్‌డి చేసిందన్నారు. గత ఐదేళ్ల లిక్కర్ మాఫియా నడిపి రూ.3500 కోట్లు దోచుకున్న విషయాన్ని ప్రజల దృష్టి మళ్లించడానికి జగన్ కుట్రలకు పాల్పడ్డారని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టను దెబ్బతీయాలనే కుట్ర పూరితంగా కల్తీ మద్యం ఫార్ములా తయారు చేశారని ఆరోపించారు. దీని ద్వారా రాష్ట్రంలో 30వేల మంది ప్రాణాలు కోల్పోయారు. 30 లక్షల మంది అనారోగ్యం పాలయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ యువత అధ్యక్షులు అచ్చాల రవి, బీసి సెల్ అధ్యక్షులు పెన్నా వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు కె.సురేష్, కొట్టే నాగ ప్రసాద్, ముకుంద, శేఖర్, ఏనుగు శ్రీను, మూలే శ్రీను, రామ సుబ్బారెడ్డి, కిరణ్, రవి, రీటా ఫయాజ్, మిన్ను, గుడిపాటి ఖాదర్, ఇస్మాయిల్, అలీను, వెన్న శ్రీను,అంజి నాయుడు, చీర్ల నాగార్జున, షరీఫ్, బుల్లా బాలబాబు, రెహ్మాన్, చిలకపాటి లక్ష్మయ్య, నజీముద్దీన్, జానీ పాల్గొన్నారు.

# కార్పొరేషన్ యంత్రాంగం అప్రమత్తం

**వర్షపు నీరు నిల్వ లేకుండా బయటకు పంపేందుకు కసరత్తు**

**కాల్ సెంటర్‌కు వచ్చిన ఫిర్యాదులు పరిష్కరించేలా చర్యలు**

**నగరంలో పర్యటించిన మేయర్, కమిషనర్, టిడిపి నేతలు**



ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: భారీ వర్షాల నేపథ్యంలో ఒంగోలు నగరపాలక సంస్థ అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. వివిధ కాలనీలలో చేరిన వర్షపు నీరును బయటకు పంపేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. గురువారం మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, ఇంజినీర్ యేసయ్య, టిడిపి నగర అధ్యక్షులు బండారు మదన్, టీడిపి నాయకులు వివిధ కాలనీలలో పర్యటించి పరిస్థితులను సమీక్షించారు. మంగమూరు రోడ్డు మర్రిచెట్టు ప్రాంతం, కొప్పోలు రోడ్డులలో ఉన్న కాలనీలలో కాల్వల ద్వారా నీరు సాఫీగా వెళ్లేందుకు చర్యలు తీసుకున్నారు. కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కాల్ సెంటర్‌కు నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి గురువారం సాయంత్రానికి 22 ఫిర్యాదులు వచ్చాయి. నగరంలోని పరిస్థితులను కమిషనర్ వెంకటేశ్వరరావు ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించారు. వర్షాలకు ఇబ్బందులుంటే కాల్ సెంటర్ 08592- 227766 ఫోన్ నెంబర్‌కు తెలియజేయాలని కమిషనర్ వెంకటేశ్వరరావు కోరారు. కాల్ సెంటర్‌లో 24 గంటలు సిబ్బంది అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు.


### నేడు ఎమ్మెల్యే ఏలూరి పర్యటన షెడ్యూల్



పర్చూరు, మేజర్‌న్యూస్: ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఈనెల 24న మార్టూరు, ఇంకొల్లు, చిన్నగంజాం మండలాల్లో పర్యటించనున్నారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాల్లో పాల్గొంటారు. ఉదయం 11 గంటలకు మార్టూరులో కార్తీక్ హాస్పిటల్ (కేఎస్ఆర్) ప్రారంభోత్సవం. ఉదయం 11:30 గంటలకు మార్టూరు ఎంపీడీవో కార్యాలయంలో హౌసింగ్‌పై సమీక్ష నిర్వహిస్తారు. మధ్యాహ్నం 12 గంటలకు ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో 103 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేస్తారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి నాగండ్ల టు పావులూరు రహదారిని పరిశీలిస్తారు. మధ్యాహ్నం 3 గంటలకు ఇంకొల్లు ఎంపీడీవో కార్యాలయంలో హౌసింగ్‌పై సమీక్ష సమావేశంలో పాల్గొంటారు. సాయంత్రం 4 గంటలకు చిన్నగంజాం ఎంపీడీవో కార్యాలయంలో హౌసింగ్‌పై సమీక్ష సమావేశంలో పాల్గొంటారు. అనంతరం చిన్నగంజాంలోని వెంకటేశ్వర కళ్యాణ మండపంలో ఉపాధ్యాయుడు సిద్ధం పాపారావు వివాహ వేడుకలో పాల్గొంటారు. రాత్రి 10 గంటలకు గుంటూరులో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి తనయుడు వివాహ వేడుకకు హాజరవుతారు.

# ముందస్తు చర్యలు చేపట్టాలి

**మొదటి పేజీ తరువాయి** జిల్లాలోని పరిస్థితిపై వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమీక్షించారు. మండల స్థాయిలో పరిస్థితిని పర్యవేక్షిస్తున్న ప్రత్యేక అధికారులుగా ఉన్న వారితోనూ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రి మాట్లాడారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యల వలన ఇప్పటివరకు ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని తెలిపారు. వర్షాలు తగ్గేంత వరకు ఇదే స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని అధికారులకు చెప్పానన్నారు. వర్షాల వలన ఎలాంటి పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా సిబ్బందిని పూర్తిస్థాయిలో నిమగ్నం చేయాలని జిల్లా పంచాయతీ అధికారి, ఒంగోలు మున్సిపల్ కమిషనర్లను ఆయన ఆదేశించారు. చెట్లు కూలి రవాణాకు అంతరాయం కలిగినా, విద్యుత్ సరఫరాకు ఆటంకం కలిగినా తక్షణమే పునరుద్ధరించేలా సిద్ధంగా ఉండాలని అధికారులకు ఆయన చెప్పారు. వాగులు పొంగుతుంటే ప్రజలెవరూ అటువైపు వెళ్లకుండా రెవెన్యూ, పోలీసు సిబ్బందితో నిరంతరం గస్తీ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. త్రాగునీరు కలుషితం కాకుండా చూడాలని, క్లోరినేషన్ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా సహించబోనని మంత్రి స్పష్టం చేశారు. అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో వర్షపు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. గ్రామాల్లోని వర్షపు నీటిని చెరువుల్లోకి మళ్లించాలని, ఒక చెరువు నిండితే మరో చెరువులోకి నీటిని మళ్లించేలా ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. జిల్లాలోని పంట నష్టంపై తనకు రెగ్యులర్‌గా నివేదికలు పంపించాలని మంత్రి చెప్పారు. పశువులను మేత కోసం తీసుకువెళ్లి, వాగుల్లో చిక్కుకునే అవకాశం ఉన్నందున కాపరులెవరూ బయటకు వెళ్లకుండా అప్రమత్తం చేయాలని అధికారులకు ఆయన దిశా నిర్దేశం చేశారు. మత్స్యకారులు కూడా సముద్రంలోకి వేటకు వెళ్లకుండా చూడాలని, వర్షం తగ్గుముఖం పట్టిందని ఎవరైనా వెళ్తే తక్షణమే వెలుపలకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి పరిస్థితినైనా సమర్థంగా ఎదుర్కొనేలా జిల్లా యంత్రాంగం పూర్తిగా సన్నద్ధమై ఉన్నదన్నారు. కలెక్టరేట్లోనూ, డివిజన్లు, మండల స్థాయిలోనూ ప్రత్యేకంగా కమాండ్ కంట్రోల్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. తనతో పాటు జాయింట్ కలెక్టర్ కూడా క్షేత్రస్థాయిలో పర్యటించి అధికారులకు అవసరమైన సూచనలు చేశామన్నారు. పునరావాస కేంద్రాలను సిద్ధం చేశామని, అవసరమైన మందులు, రేషన్ సరుకులను పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచామన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ బి.చిన ఓబులేసు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.



## ఆక్వా ఎగుమతులకు కొత్త అవకాశాలు

**మొదటి పేజీ తరువాయి** పెట్టుబడుల 'పెంపు' వల్ల అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతుందని తెలిపారు. మంత్రి లోకేశ్ విజన్, సీఎం చంద్రబాబు నాయకత్వం ఇవి కలిసి పెట్టుబడుల వర్షానికి దారితీస్తున్నాయని వ్యాఖ్యానించారు.

**రైతుల సంక్షేమం పట్ల కూటమి ప్రభుత్వ కట్టుబాటు**

కూటమి ప్రభుత్వం ఆక్వా రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.ప్రతి ఆక్వా రైతు ఉత్పత్తి లాభదాయకం అయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.మౌలిక సదుపాయాలు, ఎగుమతి మద్దతు, నాణ్యత నియంత్రణ కేంద్రాలు వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.

**ఏపి ఆక్వా బ్రాండ్‌కు అంతర్జాతీయ గుర్తింపు**

మంత్రి లోకేశ్ కృషితో 'ఆంధ్రప్రదేశ్ సీ ఫుడ్ బ్రాండ్' అంతర్జాతీయ వేదికపై గుర్తింపు పొందుతుందని ఏలూరి పేర్కొన్నారు. ఆక్వా రంగం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అన్నారు.లోకేశ్ సమర్థనీయ కృషితో రైతుల ఆదాయం పెరగడంతో పాటు, కొత్త పెట్టుబడులు రాష్ట్రానికి ఆకర్షితమవుతున్నాయి" అని ఆయన అభినందించారు.

**మంత్రి లోకేశ్‌కు అభినందనలు**

రాష్ట్ర ఆక్వా రంగానికి నూతన దిశ చూపినందుకు మంత్రి నారా లోకేశ్‌కు అభినందనలు తెలియజేస్తున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. ఆక్వా రైతుల కష్టాలను అర్థం చేసుకుని, వారి ఉత్పత్తులకు గ్లోబల్ మార్కెట్ కల్పించేందుకు కృషి చేస్తున్న లోకేశ్ నిజమైన ప్రజా నాయకుడు' అని ప్రశంసించారు.

# వర్షాలతో అన్నదాతలు నష్టపోకూడదు

**మొదటి పేజీ తరువాయి** ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. గతంలో నియోజకవర్గ పర్యటనల్లో భాగంగా కొందరు అన్నదాతలు తన దృష్టికి తీసుకు వచ్చిన పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. యూరియా, డీపీఏ వంటి ఎరువులు అవసరమైన అందరు రైతులకూ అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అదే విధంగా అధిక ధరలకు, బ్లాక్‌లో ఎరువులు విక్రయించే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్రానికి సరిపడా యూరియా, డీపీఏను కేంద్రం నుంచి తీసుకొచ్చేందుకు సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలోని అధికారులు అన్ని చర్యలూ చేపట్టారని వివరించారు. అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు పడుతున్న నేపథ్యంలో అన్నదాతలు నష్ట పోకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. మార్క్‌ఫెడ్ ద్వారా ఎరువుల విక్రయాలను పెంచడానికి కూడా కృషి చేస్తున్నట్లు మంత్రి గొట్టిపాటి ఈ సందర్భంగా వెల్లడించారు. ఖరీఫ్, రబీ సీజన్‌లో రైతులకు మరింత ఉపయుక్తంగా ఉండేలా, కేంద్రం నుంచి మార్క్‌ఫెడ్ కు వచ్చే ఎరువుల శాతాన్ని ప్రైవేటు దుకాణాదారుల కంటే ఎక్కువ పెంచేలా కేంద్రాన్ని కోరాతామని స్పష్టం చేశారు. అదే విధంగా వ్యవసాయ మార్కెట్ యార్డులకు వచ్చే పన్నుల ఆదాయాన్ని వాటి పరిధిలోని అవసరాలకు సంబంధిత పాలక వర్గాల ద్వారా వినియోగించేలా త్వరలోనే చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. దీని ద్వారా అన్నదాతలకు చెందిన చిన్న చిన్న సమస్యలు వెంటనే పరిష్కారమవుతాయని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో రైతు పక్షపాతి కూటమి ప్రభుత్వం అధికారంలో ఉందన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందీ లేకుండా చర్యలు చేపడుతున్నామన్నారు. సమీక్ష సమావేశం కార్యక్రమంలో అద్దంకి వ్యవసాయ ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జగన్ పచ్చి అబద్దాల కోరు: మంత్రి స్వామి

**మొదటి పేజీ తరువాయి** తెచ్చిందెవరని గూగుల్‌ని అడిగినా చంద్రబాబు నాయుడు, లోకేశ్ పేరు చెబుతుందన్నారు. జగన్ మాత్రం తన వల్లే గూగుల్ డేటా సెంటర్ వచ్చిందని చెప్పటం సిగ్గుచేటు అన్నారు. గూగుల్ డేటా సెంటర్‌కి జగన్‌కు సంబంధం ఏంటని ప్రశ్నించారు. వినేవాళ్లుంటే విశాఖకు సముద్రం తెచ్చింది కూడా తానేనని జగన్ అంటారని హేళన చేశారు. భోగాపురం ఎయిర్ పోర్ట్ తెచ్చింది తానేనని జగన్ అనటం సిగ్గుచేటని, భోగాపురం పోర్టును వ్యతిరేకించింది జగన్ కాదా ప్రశ్నించారు. విశాఖకు 50 కి.మీ కూడా లేని భోగాపురంలో ఎయిర్ పోర్టు ఎందుకు అని నాడు జగన్ మాట్లాడిన విషయాన్ని గుర్తుచేశారు. హైటెక్ సిటీ ఎవరు కట్టారో దేశం మొత్తానికి తెలుసని, సొంతబాబాయిని చంపి నారాసుర రక్తచరిత్ర అంటూ ప్రచారం చేసిన చరిత్ర జగన్‌ది అని దుయ్యబట్టారు. అబద్దాలు చెప్పి ప్రజల్లో చులకన కావడం తప్ప జగన్ ఇలాంటి తప్పుడు ప్రచారాలతో సాధించేదేమీ లేదని మంత్రి స్వామి తెలియజేశారు.

# వ్యర్థాలకు నిలయం సులభ్ కాంప్లెక్స్ నిర్మాణస్థలం

- ముురికి వాసనతో ప్రజల అవస్థలు
- స్వచ్ఛ ఆంధ్రపై అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్‌పురం పట్టణంలో నడిబొడ్డున బస్టాండుకు ఎదురుగా ఉన్నటువంటి సులభ్ కాంప్లెక్స్ నిర్మాణానికి కేటాయించబడిన పంచాయతీ, రెవెన్యూ స్థలం వ్యర్థాలకు మలమూత్ర విసర్జనలకు నిలయంగా దుర్గంధ భరితమైన దుర్వాసన వస్తుండటంతో బస్టాండులో బస్సుల కోసం వేచిఉండు వందలాది మంది ప్రయాణికులు పాఠశాల విద్యార్థులు వాహనదారులు స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా అధికారులు ప్రజా సమస్యలు మాకు పట్టవంటూ నిర్లక్ష్యంగా వ్యవహరించడం గమనార్హం. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత మొదటిసారి జరిగిన మండల సమావేశంలో ప్రజాప్రతినిధులు నాయకులు ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి దృష్టికి ప్రయాణికులు ప్రజలు మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని తీసుకురాగా సులభ్ కాంప్లెక్స్ నిర్మాణానికి ఎమ్మెల్యే హామీఇచ్చారు. గతంలో రెవెన్యూ చావిడిగా శిథిలావస్థలో ఉన్న గదిని గతసంవత్సరం ఉపాధి హామీ గ్రామసభ సందర్భంగా మంత్రి, కలెక్టర్, ఎమ్మెల్యే పాల్గొన్న సభలో సులభ్ కాంప్లెక్స్ నిర్మాణం త్వరలో చేపట్టనున్నట్లు తెలిపి సంవత్సరం గడుస్తున్నా నేటికీ సులభ్ కాంప్లెక్స్ నిర్మాణానికి చర్యలు తీసుకోకపోవడం అదేవిధంగా నిర్మాణ స్థలంలో వ్యర్థాలు వేయడం మలమూత్ర విసర్జన చేస్తుండటంతో మురికికుంటలా తయారై పందులు, కుక్కలు తిరుగుతూ తీవ్ర దుర్వాసన వస్తుండటం అధికారులు పట్టించుకోక పోవడం పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమ నిర్వాహణలో అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా చెప్పుకోవచ్చు. ఇప్పటికైనా అధికారులు సులభ్ కాంప్లెక్స్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసి తగిన చర్యలు తీసుకోవాలని అదేవిధంగా వ్యర్థాలు వేయకుండా స్థలంలో గ్రావెల్ వేయించి చుట్టూ ప్రహరీ నిర్మించాలని పలువురు కోరుతున్నారు.



## మాదక ద్రవ్యాలు వినియోగిస్తే శిక్షలు తప్పవు: సిఐ

బాపట్ల, మేజర్‌న్యూస్: ఈగల్ చీఫ్ ఆకే రవి కృష్ణ ఐపిఎస్ ఆదేశాలు మేరకు, బాపట్ల జిల్లా ఎస్పీ ఉమా మహేశ్వర్ సూచనలు మేరకు గురువారం బాపట్ల ఈగల్ టీమ్ ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా, బాపట్ల టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ రాంబాబు, బాపట్ల అంబేద్కర్ సెంటర్ నందు మాదక ద్రవ్యాలను పూర్తిస్థాయిలో నివారించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. చాలామంది యువత మాదకద్రవ్యాల బారిన పడి జీవితాన్ని పాడు చేసుకుంటున్నారని, తల్లితండ్రులు వారి పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించి వారి నడవడికను గుర్తించాలన్నారు. ఎక్కడైనా ఎవరైనా విద్యార్థులు చిన్నారులు మాదక ద్రవ్యాలు సేవిస్తున్నట్లు మీ దృష్టికి వస్తే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. తమ పిల్లలు కాదుగా తమకు ఎందుకులే అనుకునే భావనతో ప్రజలు ఉండవద్దని రానున్న రోజుల్లో తమ పిల్లలు కూడా డ్రగ్స్ కు అలవాటై ఇబ్బంది పడితే ఆ బాధలు తెలుస్తాయన్నారు. ఇప్పటికే అనేకమందిని గుర్తించి ఈగల్ టీం ఆధ్వర్యంలో వారికి కౌన్సిలింగ్ చేసి యువతలో మార్పు తీసుకు వస్తున్నామని, మాదకద్రవ్యాలు ఎక్కడైనా విక్రయిస్తున్న సేవిస్తున్న1972 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా సమాచారం అందించాలని కోరారు డ్రగ్స్ వద్దు బ్రో అనే నినాదాన్ని అందరిచేత పలికించారు. కార్యక్రమంలో బాపట్ల టౌన్ పోలీస్ సిబ్బంది మరియు ఈగల్ టీమ్ పాల్గొన్నారు.



## ఉద్యాన పంటలు పరిశీలన

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కారుమానుపల్లి గ్రామం తర్లుపాడు మండలంలో వర్ష ప్రభావానికి లోనైనటు వంటి మిరప తోటలను పరిశీలించడం జరిగినది. అధిక వర్షాల్లో ఉద్యాన పంటల్లో (మిరప, కూరగాయలు) తీసుకోవలసిన జాగ్రత్తలు రైతులకు వివరించారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలలో పొలంలోని నీలువ నీటిని ఎప్పటికప్పుడు పొలంలో నుంచి బయటికి పంపించే ఏర్పాట్లు చేయాలని తగు సలహాలు, సూచనలు చేశారు.

## మహిళల భద్రత కోసం 'శక్తి' యాప్‌పై అవగాహన



చీరాల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా చీరాల పట్టణంలో జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వరరావు ఆదేశాల మేరకు, డి.ఎస్.పి మోయిన్ సూచనలతో గురువారం చీరాలోని గంజిపాలెం మదరసా ఇస్లామియా ఉర్దూ పాఠశాలలో ఎస్.డి. శక్తి బృందం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో పోలీసులు మహిళల భద్రత కోసం రూపొందించిన "శక్తి" యాప్ ప్రాముఖ్యతను విద్యార్థినులకు వివరించారు. శక్తి యాప్ గురించి మహిళలకు, విద్యార్థినులకు శక్తి యాప్ వినియోగంపై అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో యాప్ ద్వారా సహాయం పొందే విధానం వివరించారు. ఈ యాప్ పనితీరు ముఖ్య ఉద్దేశం యాప్‌లోని బటన్ నొక్కడం ద్వారా ఆపదలో ఉన్న మహిళలు తక్షణమే పోలీసులను అప్రమత్తం చేయవచ్చని తెలిపారు.సమాచారం అందిన 10 నుంచి 15 నిమిషాల్లోనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకునేలా వ్యవస్థ అమలులో ఉందని తెలిపారు. ఇతర సేవలు కొరకు డయల్ 100, 112 వంటి ఇతర అత్య వసర సేవల వివరాలు కూడా విద్యార్థిను లకు వివరించారు. మహిళలు భయపడకుండా, ధైర్యంగా ఉండాలని, అవసరమైతే పోలీసులను సంప్రదించడంలో ఎలాంటి సంకోచం అవసరం లేదని సూచించారు. ఆపదలో ఉన్న మహిళలు, బాలికలకు అండగా నిలిచి, వారి భద్రతను పరి రక్షించడం శక్తి బృందం ప్రధాన లక్ష్యమని ఎస్.ఐ. హరిబాబు తెలిపారు. కార్యక్రమంలో చీరాల సబ్ డివిజన్ శక్తి టీం ఏ హరిబాబు ఎస్ఐ కె సుబ్బారావు కానిస్టేబుల్ శక్తి బృందం పాల్గొన్నారు .



## ఉపాధ్యాయునిగా మాజీ సైనికుడి ఎంపికపై హర్షం

బాపట్ల, మేజర్‌న్యూస్: మెగా డీఎస్సీ 2025 మాజీ సైనికులకు కేటాయించిన రిజర్వేషన్లు భవనం మాధవరెడ్డి ఎంపిక కావడం హర్షించదగ్గ విషయమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా భవనం మాధవరెడ్డి మాట్లాడుతూ మెగా డీఎస్సీ ఉద్యోగ సాధనలో మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు తోడ్పాటు మరువలేనిదని కొనియాడారు. ఉపాధ్యాయునిగా అపాయింట్మెంట్ పత్రాన్ని అందుకున్న భవనం మాధవరెడ్డి తనకు ఉద్యోగం వచ్చేవరకు సహాయ పడడమే కాకుండా అండగా నిలబడిన మా అధ్యక్షులు వారికి ధన్యవాదాలు తెలిపారు. నూతన ఉపాధ్యాయునిగా ఎంపికైన భవనం మాధవరెడ్డికి, మాజీ సైనికుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాకు అండగా నిలబడిన మా అసోసియేషన్ అధ్యక్షులు ఆదిశేషారెడ్డి, షేక్ మోహినుద్దీన్, సుంకర శేషగిరిరావు సీనియర్ మాజీ సైనికులు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆడిట్

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: దోర్నాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.సావిత్రి నవంబర్ 30వ తేది రిటైర్మెంట్ సందర్భంగా ఇన్ డెప్త్ ఆడిట్ ఈనెల 21వ తేది నుండి 23వ తేది వరకు జరిగింది. ఈ కార్యక్రమంలో జోన్-3 ఆర్‌జెడి డాక్టర్ కళావతి పాల్గొని కాలేజ్ ఆడిట్ మొత్తం తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా టీచింగ్ నాన్ టీచింగ్ వారితో కాలేజీ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీచింగ్ నాన్ టీచింగ్, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

## పోలీస్ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివి: ఎస్పీ



సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: పోలీస్ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ తెలిపారు. అక్టోబర్ 21 నుండి అక్టోబర్ 31 వరకు పోలీస్ అమరవీరుల సంస్మరణార్థం నిర్వహిస్తున్న వారోత్సవాలలో భాగంగా అక్టోబర్ 23న గురువారం జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీస్ పోలీస్ స్టేషన్ ల పరిధిలోని ప్రధాన కూడళ్లలో, రద్దీ ప్రదేశాల్లో పోలీస్ అమరవీరుల త్యాగాల గురించి ప్రజలకు అవగాహన కలిగే విధంగా ముద్రించిన ఫ్లెక్సీలను జిల్లా పోలీస్ అధికారులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ మాట్లాడుతూ వెలకట్టలేని త్యాగాలు చేసి అమరులైన పోలీసుల సేవలను స్మరించుకుంటూ ఈనెల 21 నుండి 31వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా పోలీస్ అమరవీరుల వారోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. శాంతి భద్రతను కల్పించడంలో ప్రధాన పాత్ర పోషించే పోలీస్ శాఖలో ఉద్యోగం నిత్యం సవాళ్లతో కూడుకుని ఉంటుందన్నారు. ఎన్ని సవాళ్లు ఉన్నప్పటికీ పోలీస్ సిబ్బంది తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారన్నారు.



## సముద్ర తీరాన్ని పరిశీలించిన ఆర్డీవో

బాపట్ల, మేజర్‌న్యూస్: వాయుగుండం ఏర్పడి వర్షాలు పడుతున్న నేపథ్యంలో సూర్యలంక సముద్ర తీరాన్ని ఆర్డీవో గ్లోరియా , ఎమ్మార్వో సలీమా ,రూరల్ సీఐ శ్రీనివాసరావు, పట్టణ మున్సిపల్ కమిషనర్ జి రఘునాథ్ రెడ్డి గురువారం పరిశీలించారు. సూర్యలంక సముద్రం స్నానానికి వచ్చే పర్యాటకులు ఎక్కువ లోతు వెళ్ళకుండా చూడాలని గజేతగాళ్లకు సూచించారు. గజేత గాళ్ళు పోలీస్ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## నేడు మండలంలో కెఎస్ఎస్ సభ్యుల సమావేశం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆదేశాలమేరకు శుక్రవారం మండలంలోని వి.బైలు, చెన్నపునాయునిపల్లె, డిజిపేట,బోయమడుగుల పంచాయతీల పరిధిలో టిడిపి కుటుంబ సాధికార సారథుల నియామకం అవగాహన సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఉదయం 10గం టలకు వి.బైలు, 11గంటలకు చెన్నపునాయు నిపల్లె, 12గంటలకు డిజిపేట, మధ్యాహ్నం 2గంటలకు బోయమడుగుల పంచాయతీల పరిధిలో కెఎస్ఎస్ సభ్యుల సమావేశం జరుగునని సమావేశాలకు ఆయా పంచాయతీల గ్రామటిడిపి అధ్యక్షులు, నాయకులు కెఎస్ఎస్ సభ్యులు, కార్యకర్తలు, క్లస్టర్ యూనిట్ ఇంచార్జిలు, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు పాల్గొనాలని మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్ టిడిపి శ్రేణులకు తెలిపారు.



## రైతులకు మిల్లెట్ల ప్రాసెసింగ్ విలువ వృద్ధిపై శిక్షణ

బాపట్ల, మేజర్‌న్యూస్: ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని డాక్టర్ ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల బాపట్ల లో గురువారం రైతులకు మిల్లెట్ల ప్రాసెసింగ్ వాల్యూ ఎడిషన్ అనే రైతుల శిక్షణ కార్యక్రమం అసోసియేట్ డీన్ డాక్టర్ డీ స్మిత్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు.ఆయన మాట్లాడుతూ రైతులు, గ్రామీణ యువత మిల్లెట్ల ప్రాసెసింగ్ ద్వారా కొత్త పారిశ్రామిక అవకాశాలను సృష్టించుకోవాలని సూచించారు.మిల్లెట్ల ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలుగా గుర్తింపు పొందుతున్న నేపథ్యంలో వాటి విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ ద్వారా రైతులు అధిక ఆదాయం పొందవచ్చు తెలిపారు.విశ్వవిద్యాలయం వారు రైతుల ఆర్థిక అభివృద్ధి కోసం ఆధునిక ప్రాసింగ్ సాంకేతికతలను అందుబాటులోకి తెస్తుందని ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు రైతులలో వ్యాపార ఉత్పత్తిని పెంచుతుందని పేర్కొన్నారు.శిక్షణ కార్యక్రమంలో డాక్టర్ రవిబాబు, శ్రీనివాసుల రెడ్డి, కె వి ఎస్ రామ్ రెడ్డి, విష్ణువర్ధన్, కె లావణ్య, రైతులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కుటుంబ సాధికార సారధులు ప్రజల్లోకి తీసుకెళ్లాలని పట్టణ టిడిపి అధ్యక్షులు షేక్ ఫిరోజ్ అన్నారు. ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఆదేశాల మేరకు 10వ వార్డు కెఎస్‌ఎస్ సభ్యులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు షేక్ ఫిరోజ్ మాట్లాడుతూ వార్డులో సమస్యలను తెలుసుకొని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు .ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి అందేలా చొరవ చూపాలన్నారు. పార్టీ బలోపేతానికి పాటుపడాలని తెలిపారు. కార్యక్రమంలో టౌన్ కెఎస్‌ఎస్ ఇంచార్జ్ షేక్ షరీఫ్, పట్టణ టిడిపి ఉపాధ్యక్షులు కొలిపర్తి మారుతీ కుమార్, క్లస్టర్ ఇంచార్జీలు బుల్లా బాలబాబు, షేక్ రహీమాన్, వార్డు అధ్యక్షులు షేక్ మిన్ను, కెఎస్‌ఎస్ సభ్యులు పాల్గొన్నారు.



## సంద్రపాటి ప్రసాద్ వర్ధంతి వేడుకల్లో ఇమ్మడి కాశీనాథ్

మార్కాపురం, మేజర్‌న్యూస్: జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ కార్యాలయం నందు దళిత ఉద్యమనేత, బహుజన నాయకులు సంద్రపాటి ప్రసాద్ 4వ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించడం జరిగింది. అనంతరం ఇమ్మడి కాశీనాథ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు దూదేకుల మస్తానయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్, జనసేన నాయకులు విజయరావు నరసింహారావు, పిన్నెబోయిన శ్రీనివాసులు, ఉమ్మడి రవీంద్ర, కంబం వెంకట రమణ, బెల్లంకొండ రామకృష్ణ, ఖాలీద్, సంద్రపాటి ఖాలేబ్, సంద్రపాటి సూర్య ప్రకాష్, సంద్రపాటి భాస్కర్, ఎనిబెర కిషోర్, బూదాల సతీష్, ఎలకపాటి రోజ్ పవన్, దారివేముల ప్రదీప్, దారివేముల సందీప్, ఆదినారాయణ, ఎలిశెట్టి భరత్, పిచ్చయ్య, ఓర్సు సత్యనారాయణ, సంద్రపాటి ప్రసాద్ యువసేన పాల్గొన్నారు.



## మున్సిపల్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో క్షేత్రస్థాయిలో మునిసిపల్ అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని మునిసిపల్ కమీషనర్ పి.కృష్ణ మోహన్ రెడ్డి తెలిపారు. గురువారం పురపాలక సంఘం పరిధిలోని ఒంగోలు బస్టాండ్, పామూరు రోడ్డు, ఎం.ఎస్.ఆర్ రోడ్డు, బాదుల్లావారివారి వీధి, గార్లపేట రోడ్డు తదితర ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ మరో రెండు మూడు రోజులు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో పురపాలక సంఘం పరిధిలో ఇంజనీరింగ్, ప్రజారోగ్య విభాగం అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రధానంగా పట్టణ శివారు ప్రాంతాలైన కాశిరెడ్డి కాలని, శివనగర్, బిసి కాలని, బొగ్గుల గొంది తదితర కాలనీలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పట్టణంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. పట్టణంలో వర్షపు నీటి నిల్వలు లేకుండా గ్యాంగ్ వర్క్ ద్వారా మురుగు కాలువలను శుభ్రపరచాలని శానిటరీ సెక్రెటరీ సిబ్బందికి సూచించారు. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకొని అప్రమత్తంగా ఉండాల న్నారు. కమీషనర్ వెంట ఎఈలు కోటేశ్వరరావు, మాధవరావు, శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, సచివాలయ, మునిసిపల్ సిబ్బంది తదితరులున్నారు.

# బీసీ సంక్షేమ హాస్టల్‌ను పరిశీలించిన ఎంపిడివో





కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని అల్లినగర గ్రామంలో ఉన్న బీసీ సంక్షేమ హాస్టల్‌ను స్థానిక ఎంపీడీవో ఎస్ సత్యం, డిప్యూటీ ఎంపీడీవో జె సిహెచ్ చెన్నారావులు గురువారం ఆకస్మికంగా పరిశీలించారు. ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నందున పడబాటుకు సిద్ధంగా ఉన్న భవనాలను పరిశీలించు సందర్భంగా గ్రామంలో ఉన్న బీసీ సంక్షేమ హాస్టల్ అద్దె భవనంలో నిర్వహించటం అది కూడా పెచ్చులూడి అధ్వానంగా ఉండటంతో అక్కడ ఉన్న సిబ్బందిని పిలిచి వెంటనే సంక్షేమ అధికారికి సమాచారం ఇచ్చి ప్రత్యామ్నాయంగా అద్దె భవనాన్ని వెంటనే చూసి అక్కడికి విద్యార్థులను తరలించాలని, త్వరలో అనుకూలంగా ఉన్న ఏదైనా ప్రభుత్వ భవనానికైనా లేదా శుభ్రంగా ఉన్న అద్దె భవనానికైనా హాస్టల్లో తరలించి విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలకు సిఫారసు చేసినట్లు తెలియజేశారు. అలాగే పాఠశాల భవనాలను, గ్రామంలో ఇంకా ఏదైనా పాత పడ్డ మిద్దెలు ఏమైనా ఉన్నాయని అడిగి తెలుసుకుని వాటిని పరిశీలించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ సిబ్బంది ఇంకా వర్షం ఎడతెరిపి లేకుండా పడటం కొనసాగినట్లయితే అప్రమత్తంగా ఉంటూ, ఎక్కడ ఎటువంటి అపాయకర పరిస్థితులు చోటు చేసుకోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక పంచాయతీ కార్యదర్శి దస్తగిరి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ప్లేట్లు, గ్లాసులు, దుప్పట్లు పంపిణీ



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: భారతీయ స్టేట్ బ్యాంక్ త్రిపురాంతకం శాఖ 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బ్యాంకు అధికారులు సిబ్బందిలోని భవిత దివ్యాంగుల పాఠశాలలో ఉన్న దివ్యాంగ విద్యార్థులకు అన్నం ప్లేట్లు గ్లాసులు దుప్పట్లు పంపిణీ చేశారు. బ్యాంకులు మధ్యతరగతి కుటుంబాల రైతన్నలకి పంటలపై రెండు సదుపాయం కల్పించడంతోపాటు నిరుపేదలైన వికలాంగులకు చేయూతగా ప్లేట్లు, గ్లాసులు తుప్పట్లు అందించటం హర్షనీయమని మండల విద్యాశాఖ అధికారులు తేలుకుట్ల రాజశేఖర్ రెడ్డి, తులసి, మల్లికార్జున, నాయకులు, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ద్వారా తీవంగులైన వారికి సహాయ కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని పాఠశాల విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కందుకూరు రీజినల్ అధికారి వి.అప్పలరాజు చేతులు మీదుగా మండలంలోని చెరువు కొమ్ముతాండ వారైనా తల్లిదండ్రు లేని అనాధ పిల్లలకు ఇరువురికి ఒక్కొక్కరికి 25 వేల రూపాయలు చొప్పున డిపాజిట్ చేశారు. స్థానిక బ్రాంచ్ మేనేజర్ రాధాకృష్ణ, క్షేత్రాధికారి మల్లికార్జున రావు, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ వీరగంధం శ్రీనివాసబాబు, బ్యాంకు ఉద్యోగ సిబ్బంది, మండల విద్యాశాఖ అధికారులు రాజశేఖర్ రెడ్డి, తులసి, మల్లికార్జున, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## పొంగిపొర్లుతున్న దొంగల వాగు, తీగలేరు వాగులు

పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: కురుస్తున్న వర్షాలతో తీగలేరు వాగు, దొంగల వాగు పొంగి పొర్లుతుంది. దీంతో ఎగువ చెర్లోపల్లి, గంటవానిపల్లి, చిన్న దోర్నాల ప్రజల రాకపోకలు స్తంభించాయి. ఎగువచెర్లోపల్లి, గంటవానిపల్లి. చిన్న దోర్నాల వద్ద తీగలేరు వాగులు చప్టాలపై నుండి వరదనీరు ఉదృతంగా ప్రవహిస్తుండటంతో ప్రజల రాకపోకలు స్తంభించాయి. వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. వరద నీరు పెరుగుతుండటంతో యాత్రికులు. ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఈ తీగలేరు వాగు లపై ఎగువచెర్లోపల్లి, గంటవాని పల్లె, చిన్న దోర్నాల వద్ద బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. వర్షాలు వచ్చినప్పుడు మాత్రమే నాయకులకు అధికారులకు ఆబ్రిడ్జిలు గుర్తుకొస్తుంటాయి. దశాబ్దాల తరబడి తీగలేరు వాగుపై బ్రిడ్జిల నిర్మాణం నోచుకోలేదు. ప్రజలకు నష్టం జరగక ముందే నాయకులు, అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. వర్ష ప్రభావం వల్ల పొంగినవాగులు, వంకలు, వాగుల వల్ల వాహన రాకపోకలు స్తంభించినందున ఎర్రగొండపాలెం సిఐ అజయ్ కుమార్, దోర్నాల ఎస్ఐ వి.మహేష్ వారి సిబ్బంది, రెవిన్యూ సిబ్బందితో గంటవాని పల్లె, కొత్తూరు, చిన్న దోర్నాల వాగులను పరిశీలించడం జరిగింది. ప్రజలకు, యాత్రికులకు, వాహనదారులకు తగు సూచనలు చేయడం జరిగింది.


## ఆ ప్రదేశంలో చినుకు పడితే మోకాల్లోతు నీరు



చీరాల, మేజర్‌న్యూస్: చీరాల మండలం దేవాంగపురి గ్రామ శివాలయం వద్ద అధిక వర్షాల కారణంగా అనేక సంవత్సరాలగా గ్రామ ప్రజలు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో గ్రామ పరిసర నివసితులు అధికారులు తక్షణమే స్పందించి తన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. వర్షాల వల్ల ఏర్పడిన సమస్యలను తక్షణమే పరిష్కారం చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## రెవెన్యూ భూసమస్యల పరిష్కారానికి గ్రామసభ

సిఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని రేగులచెలక వెబ్ ల్యాండ్ పునరుద్ధరణకు ఉన్నతాధికారుల సూచనలతో తహశీల్దార్ మహమ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో రెవెన్యూ భూసమస్యల పరిష్కారానికి గ్రామసభ నిర్వహించినట్లు రేగులచెలక సర్పంచ్ బత్తుల కృష్ణకుమారి రమణయ్య అన్నారు. గురువారం రేగులచెలక సచివాలయంలో



డిస్ప్యూట్ నమోదులో ఉన్నటువంటి భూములకు సంబంధించిన రైతులు, పట్టాదారులు భూములకు సంబంధించి తగిన ఆధారాలను డాక్యుమెంట్లను 123మంది రైతులు సర్పంచ్ బత్తుల అధ్వర్యంలో రెవెన్యూ సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో రెవెన్యూ అధికారుల అండతో నాయకులు కొందరు ఆక్రమణదారులు రేగుల చెలక రెవెన్యూ పంచాయతీ పరిధిలో ప్రభుత్వ బీడు భూము లు ఆక్రమించుకుని రికార్డులు తారుమారు చేసి కంప్యూటర్ నమోదు చేయించుకుని రియల్ ఎస్టేట్ వ్యాపా రానికి ప్రయత్నాలు చేస్తున్న విషయాన్ని జిల్లాకలెక్టర్ ఉన్నతాధికా రులకు ఫిర్యాదు చేయగా రేగులచెలక వెబ్ ల్యాండ్ మొత్తాన్ని డిస్ప్యూట్ పెట్టగా గత మూడు సంవత్స రాలుగా గ్రామానికి చెందిన రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి సమక్షంలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లగా ప్రత్యేకంగా గ్రామసభ నిర్వహిం చినట్లు సర్పంచ్ తెలిపారు. డాక్యుమెంట్లను పరిశీలించి ఉన్నతాధికారులకి నివేదిక పంపిస్తానని తహశీల్దార్ ప్రక టనలో తెలిపారు.కార్యక్రమంలో సర్పంచ్ బత్తుల కృష్ణ కుమారి రమణయ్య, వీఆర్వో షరీఫ్, నాయకులు కుక్కా తిరపతయ్య, దర్శిగుంట్ల ఆదినా రాయణ, టి.ఈశ్వరయ్య, రెవెన్యూ, సచివాలయ సిబ్బంది, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## వర్షపునీటి ఊటలో ప్రభుత్వ భవనాలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలో గత మూడురోజులుగా కురుస్తున్న వర్షానికి స్థానిక మండల తహశీల్దార్ కార్యాలయం నందు తహశీల్దార్ గది, రికార్డులు భద్రపరచు గదిలో నీరు నెమ్ముదిగి గదుల్లో వర్షపునీటి చెమ్మలతో విధులకు ఆటంకం కలుగుతుండటంతో తహశీల్దార్ మహమ్మద్ హుస్సేన్ కంప్యూటర్ గదిలో విధులు నిర్వహిస్తున్నారు. అధికారులు నీరురాకుండా తగిన మరమ్మతులు చేయాలని సంబంధిత అధికారులకు తెలిపినట్లు తహశీల్దార్ తెలిపారు. అదేవిధంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సగభాగం నీరుకారుతూ నెమ్ముఉండటంతో ఆస్పత్రికి వచ్చే రోగులు సిబ్బంది ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు.

## నిత్య విద్యార్థిలా వైద్యులు ఉండాలి

### ప్రభుత్వ వైద్య కళాశాలలో ఘనంగా ఫ్రెసర్స్ డే వేడుకలు




ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు వైద్య కళాశాల విద్యార్థులు రాష్ట్రంలో అన్ని కళాశాలల కంటే ఒంగోలు వైద్య కళాశాల విద్యార్థులు ఆదర్శంగా నిలవాలని, సమాజంలో నిత్య విద్యార్థిగా ఉన్నప్పుడే మంచి వైద్యులుగా రానించ వచ్చునని ఒంగోలు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. అశోక్ కుమార్ పిలుపు నిచ్చారు. ఒంగోలు 2025 ఎంబిబిఎస్ బ్యాచ్ విద్యార్థుల ఫ్రెషర్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో విద్యార్థుల తల్లదండ్రుల పాల్గొన్నారు. వైద్య వృత్తి కెరీర్‌గా చూడకుండా సేవగా పరిగణించి పేద ప్రజలకు సేవ చేయాలి అని జిజిహెచ్ సూపరిండెంట్ డా. మాణిక్యరావు అన్నారు. మంచీ క్రమ శిక్షణతో ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. లక్షల్లో పోటీ పడితే డాక్టర్ అయ్యే అదృష్టం కొందరికే దక్కుతుంది అని జిజిహెచ్ డిప్యూటి సూపరిండెంట్ డా. కిరణ్ కుమార్ అన్నారు. సమాజం పై మన ప్రభా వం అధికంగా ఉంటాయి కాబట్టి ప్రతి విషయంలో జగురూకథతో ఉండాలన్నారు.

## దేవాంగపురిలో నీట మునిగిన ప్రాంతాలను పరిశీలించిన ఎంపిడివో



చీరాల మేజర్ న్యూస్ చీరాల మండలం దేవాంగపురి గ్రామపంచాయతీ ఏరియాలోని వెంకటసుబ్బయ్య కాలనీలో భారీ వర్షాల నేపథ్యంలో చీరాల మండల అభివృద్ధి అధికారిణి ఎన్.విజయనీటిలో మునిగిన ఇండ్లను పరిశీలించి వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించి తదుపరి చర్యలు తీసుకొని అప్రమత్తంగా ఉండాలని, వర్షంలో విద్యుత్ స్తంభాలు తాకరాదని, లోతట్టు ప్రాంతాల నివాస్తులను దగ్గరగా ఉన్న స్కూల్లో తరలించాలని తెలియజేసియున్నారు. ఈ కార్యక్రమంలో దేవాంగ పురి గ్రామ సెక్రెటరీ మండలపు శ్రీనివాసరావు, గ్రామ ప్రజలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో వెంకటరత్నం



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ముప్పాళ్లపాడు పంచాయతీలోని రామయ్య పల్లి గ్రామానికి చెందిన కటికల విజయ్ కుమార్ కుమార్తె వివాహ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర ఎస్సి సెల్ కార్యదర్శి కటికల వెంకటరత్నం పాల్గొని నూతన వధువును ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బలసాన్ని బెంజిమెన్, బలసాని యెహొషువ, గోన రమేష్, కటికల బ్లెస్సింగ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్‌ను కలిసిన హల్చల్ జహీర్



పొదిలి, మేజర్‌న్యూస్: పొదిలి సర్కిల్ కార్యాలయంలో నూతన బాధ్యతలు స్వీకరించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజేష్‌కుమార్‌ను మర్యాద పూర్వకంగా గురువారం పొదిలి జనసేన నాయకులు హల్చల్ జహీర్ కలిసి బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జనసేన యువ నాయకులు నాగార్జున,మదర్ వలి తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలకు దెబ్బతిన్న పత్తి పంట పరిశీలించిన ఎమ్మెల్యే కందుల



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్. అధిక వర్షాలకు దెబ్బతిన్న ప్రత్తి పంటను, చింతకుంట్ల, బడే ఖాన్ పేట గ్రామంలో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మరియు వ్యవసాయ శాఖ సిబ్బంది దెబ్బతిన్న ప్రత్తి పంటను సందర్శించారు. ఈ వర్షాలు వల్ల పత్తి పంట నష్టం ఎక్కువ జరిగిందని, అదేవిధంగా వ్యవసాయ అధికారులను అన్ని దెబ్బతిన్న పంటలను పరిశీలించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. అలాగే ఈ విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి వ్యవసాయశాఖమంత్రి దృష్టికి తెలియపరుస్తామని కూడా చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ అయినటువంటి మాలపాటీ. వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. సహాయ వ్యవసాయ సంచాలకులు డి.బాలాజీ నాయక్ వారు రైతులతో మాట్లాడుతూ బాడవ నేలల్లో పంట పొలాల్లో నిల్వ ఉన్న నీటిని త్వరితగతంగా నీటిని బయటకు పంపించాలని తగు సలహాలు, సూచనలు చేశారు. ఈ పంట పరిశీలన కార్యక్రమంలో మార్కాపురం మండల వ్యవసాయ అధికారిని కే.బుజ్జి బాయి, ఏఈ ఓ.సునీల్ నాయక్, స్థానిక విఏఏలు, ఎంపీఈఓలు పాల్గొన్నారు. వ్యవసాయ శాఖ సిబ్బంది అందరూ కష్టకాలంలో రైతులకు అండగా ఉండాలని ఏడిఏ బాలాజీ నాయక్ ఆదేశించారు.

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులోని నిందితులకు జైలు శిక్ష, జరిమానా

ఒంగోలు, మేజర్‌న్యూస్ : బాధితురాలను పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేసిన అట్రాసిటీ కేసులోని నిందితుడికి జీవిత ఖైదు, రూ.35,000 జరిమానా, వారి తల్లిదండ్రులకు రెండు సంవత్సరాలు జైలుశిక్ష, ఒక్కొక్కరికి రూ.10,000 జరిమానాను ఒంగోలు న్యాయస్థానం విధించింది. ముగ్గురు నిందితులకు శిక్ష పడేలా సమర్థవంతంగా విచారణ జరిపి విధులు నిర్వహించిన పోలీస్ అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ప్రత్యేకంగా అభినంచారు. వివరాల్లోకి వెళితే బేస్తవారిపేట గ్రామం, మండలానికి చెందిన నిందితుడు దూదేకుల సైదావలి(22), తండ్రి ఖాదర్ వలి, బాధితురాలు (24)తో పరిచయం పెంచుకున్నాడు. 2020 సంవత్సరం నుండి ప్రేమిస్తున్నానని నమ్మించి, పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి ఆమెను మోసం చేశాడు. ఈ నేపథ్యంలో బాధితురాలితో సన్నిహితంగా ఉంటూ, బాధితురాలు అదే విషయాన్ని పెద్దలకు చెప్పగా పెద్దలు నిందితుడు కుటుంబంతో చర్చలు జరిపారు. చర్చల సమయంలో నిందితుడు సైదావలి, అతని తండ్రి ఖాదర్‌వలి(48), తల్లి కాశమ్మలు (39) బాధితురాలు ఎస్సీ మాల కులానికి చెందినవారైం దున ఆమెను వివాహం చేసుకోబోమని పేర్కొంటూ, నువ్వు చేసేది చేసుకోమని బెదిరించారు. తదుపరి భాదితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కంభం పోలీస్ స్టేషన్‌లో కేసునమోదయింది. అప్పటి ఎస్సై వి.నాగమల్లేశ్వర రావు కేసు నమోదు చేయగా, అప్పటి మార్కాపురం డిఎస్పీ ఎం.కిశోర్ కుమార్ అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టి, నిందితులను అరెస్టు చేసి రిమాండుకు పంపి, అనంతరం కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. అనంతరం పబ్లిక్ ప్రాసిక్యూటర్ వై ప్రశాంతి కుమారి ప్రాసిక్యూషన్ తరుపున వాదించారు. పోలీస్ సిబ్బంది సాక్షులను కోర్టులో సమయాను సారం హాజరు పరుస్తూ జిల్లాఎస్పీ మార్గదర్శకత్వంలో పటిష్టమైన గుడ్ ట్రయల్ మానిటరింగ్ ద్వారా సమర్ధవంతంగా విచారణ నడిపి సరైన సాక్ష్యాధారాలతో నిందితులపై నేరనిరూపణ చేసినందున తేది 23.10.2025న సెషన్స్ జడ్జి టి.రాజా వెంకటాద్రి ఏ1 నిందితుడికి జీవిత ఖైదు, రూ.35,000 జరిమానా, ఏ2, ఏ3 నిందితులకు రెండు సంవత్సరాలు జైలు శిక్ష, ఒక్కొక్కరికి రూ.10,000లు జరిమానా విధిస్తూ తీర్పు నిచ్చారు. సదరు కేసులో సరైన సాక్ష్యాధారాలు కోర్టులో ప్రవేశపెట్టి సమర్ధవంతంగా ట్రయల్ మానిటరింగ్ చేసి నిందితుడు శిక్షించబడటంలో క్రియాశీలక పాత్ర పోషించిన అప్పటి మార్కాపురం డి.యస్.పి.ఎం. కిశోర్‌కుమార్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ వై.ప్రశాంతి కుమారి, ప్రస్తుతం టంగుటూరు ఎస్సై వి.నాగ మల్లేశ్వరరావు, కోర్టు లైజన్ హెడ్ కానిస్టేబుల్ ఎ. శ్రీనివాసులు, కానిస్టేబుల్ ఎం.హరికృష్ణలను ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ప్రత్యేకంగా అభినందించారు.

# జిల్లా కోఆర్డినేటర్ గురుకులాల జయకు షోకాజ్ నోటీసు

### ఉద్యోగాల అక్రమ నియామకాలుపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలి : సుజన్ మాదిగ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు సుజన్ మాదిగ ఫిర్యాదుతో జిల్లా కో ఆర్డినేటర్ గురుకులాల జయకు పై అధికారుల నుండి షోకాజ్ నోటీసులు అందాయి. గురుకుల బాలికల, బాలుర పాఠశాలల జిల్లా కో-ఆర్డినేటర్ దుడ్డు జయ అక్రమంగా, దొడ్డిదారిన అర్హత లేనివారికి, గురుకులాల్లో బోధన ఉపాధ్యాయులు, ఇతర ఉద్యోగాలు, కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ ద్వారా నియమించి, లక్షల రూపాయలు సొమ్ము, అవినీతి మార్గాన దండుకున్నారని మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు సుజన్ మాదిగ ఆధ్వర్యంలో తాడేపల్లిలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శికి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ ఫిర్యాదుపై గురువారం రాష్ట్ర సంక్షేమ శాఖ గురుకులాల రాష్ట్ర ప్రధాన కార్యాలయం నుండి డిసిఓ దుడ్డు జయతోపాటు అక్రమంగా ఉద్యోగాల్లో చేరిన వారందరికీ షోకాజ్ నోటీసు అందించడం జరిగింది. వారం రోజులలో దీనికి వివరణ ఇవ్వాలని నోటీసుల్లో తెలియజేశారని సుజన్ మాదిగ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకులాల సంరక్షణలో, జిల్లా కో-ఆర్డినేటర్ జయ విఫలం చెందారని, బాలికలు నివసించే గురుకులాల్లో పురుష ఉద్యోగులకు నియమకాలు అందించడం, దీంతో పాటుగా కాంట్రాక్టుగా నియమించే ఉపాధ్యాయ సిబ్బందికి టెట్ క్వాలిఫికేషన్ లేకుండా బోధన సిబ్బందిని నియమించటం, అదేవిధంగా మెనూ కాంట్రాక్టులో జరిగే అవకతవకలుతో పాటుగా పలు అంశాలపై ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. విచారణలో పూర్తిస్థాయి వాస్తవాలు బయటపడతాయని, అవినీతికి పాల్పడిన వారందరిపై చట్టపరమైన చర్యలు చేపట్టడం ఖాయమని ఆయన తెలియజేశారు.

## టిడిపి మండల పార్టీ కన్వీనర్‌గా మేకల వలరాజు యాదవ్ ఏకగ్రీవ ఎన్నిక



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షునిగా మేకల వలరాజును తెలుగు దేశం పార్టీ అధిష్టాన వర్గం ఏకగ్రీవంగా ఎంపిక చేసింది. రెండోసారి కూడా మేకల వలరాజు యాదవ్‌ని మండల పార్టీ అధ్యక్షుడిగా ఎంపిక చేయడం మండలంలోని బీసీ వర్గాలు హర్షవర్తం చేస్తున్నాయి. ఈ సందర్భంగా వలరాజు యాదవ్‌ని సూర్యప్రతినిధి ప్రశ్నించగా పార్టీకి విధేయతగా ఉంటూ క్రమశిక్షణతో అందరికీ అనుకూలంగా ఉండటం వల్ల తనకు ఈ పదవి బాధ్యతలు అప్పజెప్పడం తనకు పార్టీ మండల బాధ్యతలు అప్పజెప్పడం తనకెంతో సంతోషంగా ఉందని తనపై అధిష్టానం పార్టీ బాధ్యతను క్రమశిక్షణతో అందరికీ అందుబాటులో ఉండి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తారని తనకి పదవి ఇచ్చినందుకు ఎర్రగొండపాలెం నియోజక వర్గ టిడిపి ఇంచార్జ్ గూడూరి ఎగూడూరి ఎలక్షన్ బాబు ఎరిక్షన్ బాబుకు వలరాజు యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.

## సిద్దవరంలో ఉరకేత్తిన వేరుశనగ పంటను పరిశీలించిన ఏవో

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: మండలంలోని సిద్దవరం గ్రామంలో గురువారం భారీ వర్షాలకు దెబ్బతిన్న వేరుశనగ పంటను మండల వ్యవసాయ అధికారి పరిశీలించారు. గ్రామంలో మొత్తం 8 మంది రైతులు 17 ఎకరాలలో వేరుశనగ పంటను సాగు చేసారు. రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు వేరుశనగ పంట మొలకలు వచ్చి నష్టం వాటిల్లింది. నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని వ్యవసాయ అధికారి కే ప్రకాష్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు చినబాబు, మల్లికార్జున,వ్యవసాయ విస్తరణ అధికారి విక్రమ్, రైతులు పాల్గొన్నారు.